పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 160 | బుధవారం 25-3-2026 | పేజీలు 12 | వెల 5/-

# రేవంత్ యు టర్న్..!

## హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై మళ్లీ మలుపు

**(అనంచిన్ని వెంకటేశ్వరరావు, ఈ దశాబ్ది ఉత్తమ పరిశోధన పాత్రికేయ అవార్డు గ్రహీత,9440000009)**

హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల వ్యవహారం మరోసారి తీవ్ర చర్చకు దారితీసింది. ఇన్నాళ్లు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఒక్కసారిగా స్టాండ్ మార్చడం జర్నలిస్టు వర్గాల్లో ఆవేదనకు కారణమైంది. ముఖ్యంగా జవహర్‌లాల్ జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ (జేఎన్‌జే) సభ్యుల ఆశలు ఒక్కసారిగా దెబ్బతిన్నాయి.

**18 ఏళ్ల నిరీక్షణకు బ్రేక్.?**

ఏళ్ల తరబడి డబ్బులు చెల్లించి, స్థలాల కోసం పోరాడుతున్న జేఎన్‌జే సభ్యులు ఇప్పుడు మళ్లీ మొదటి దశకు చేరిన పరిస్థితి కనిపిస్తోంది. వైఎస్ హయాంలో కేటాయించిన రెండు స్థలాలపై ఆశలు పెట్టుకున్నా, సుప్రీంకోర్టు తీర్పుతో అవి రద్దయ్యాయి. దీంతో "ఇన్నాళ్ల పోరాటం వృథా అయిందా?" అనే ప్రశ్న ఉత్కంఠగా మారింది.

**లీగల్ మార్గాలు మూసుకుపోయినట్టే.!**

**సుప్రీంకోర్టు తీర్పుతో:**

పాత కేటాయింపులు రద్దయ్యాయి. ఈ భూములు ప్రభుత్వానికి తిరిగి వెళ్లే అవకాశం ఉంది. నాటి జర్నలిస్టులు చెల్లించిన డబ్బుపై అనిశ్చితి నెలకొంది. ఈ విషయంలో ప్రభుత్వంపై జర్నలిస్టుల్లో "నమ్మక ద్రోహం" అన్న భావన బలపడుతోంది.

**కొత్త ఫార్ములా... సొసైటీలకు చెక్!**

తాజా ప్రకటనలో సీఎం స్పష్టం చేసిన విషయంలో సొసైటీలకు వేరుగా కేటాయింపులు ఉండవు.






అర్హులైన జర్నలిస్టులందరికీ ఒకేసారి కేటాయింపు చేయాలనే ప్రతిపాదన పలు ఆలోచనలకు తావిస్తోంది. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా ఫ్యూచర్ సిటీలో స్థలాలు ఇవ్వాలనే ప్రతిపాదనను ముందుకు తెచ్చారు.

**పీటముడి :**

"అందరూ కలిసి ప్రతిపాదనలు ఇవ్వండి. లేకపోతే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది" అని సీఎం హెచ్చరిక స్వరంలో పేర్కొన్నారు. దీంతో జేఎన్‌జేకు షాక్ ఇచ్చినట్లు అయింది. ఈ నిర్ణయం వల్ల మిగతావారికి ఆశ కలిగింది. జేఎన్‌జే సొసైటీ ఇప్పటివరకు "ముందు మాకు న్యాయం" అన్న డిమాండ్ పక్కకు వెళ్లిపోయి, అందరినీ ఒకే వరుసలో నిలబెట్టిన పరిస్థితి ఏర్పడింది.

**అర్హులెవరు.?**

సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన కొత్త వివాదానికి నాంది పలికినట్లయింది.
ఇప్పుడు ప్రధాన ప్రశ్న...
18 ఏళ్ల క్రితం సభ్యులేనా అర్హులు.?
లేక ఇప్పటి వరకు వచ్చిన జర్నలిస్టులందరా.?
ప్రింట్, టీవీ, వెబ్, డిజిటల్ రంగాల జర్నలిస్టులందరినీ ఎలా గుర్తిస్తారు.? ఇదే ఇప్పుడు పెద్ద చర్చగా మారింది.

**పాత భూములపై ఫుల్ స్టాప్**

పేట్ బషీరాబాద్, నిజాంపేట వంటి కీలక భూములను ఇవ్వడం లేదని సీఎం స్పష్టం చేసినట్టు సమాచారం. దీంతో పాత కేటాయింపులపై ఆశలు పూర్తిగా చెదిరిపోయినట్టే. ఈ సమావేశంలో క్లారిటీ లేదు. ప్రెస్ క్లబ్ అంశంపై జరిగిన సమావేశంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులు సీఎంను కలిశారు.అయితే సొసైటీలకు ఇస్తారా? వ్యక్తులకు ఇస్తారా? అన్న కీలక ప్రశ్నకు స్పష్టత రాలేదు.

**చివరి జంజాట మాటలు**

ఇది ఇప్పుడు కేవలం హౌజింగ్ సమస్య కాదు.! ఇది పాత హక్కులు జం కొత్త విధానం. ఇది న్యాయం ఐ సమానత్వం ఒకవైపు 18 ఏళ్ల పోరాటం.! మరోవైపు అందరికీ సమాన న్యాయం అనే వాదన. మొత్తం మీద... 'రేవంత్ యు టర్న్'తో హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య మళ్లీ మొదటికి చేరింది. పరిష్కారం మాత్రం ఇంకా దూరంగానే కనిపిస్తోంది.!

# సర్వర్ షట్‌డౌన్

### 2 గంటల పాటు నిలిచిన రిజిస్ట్రేషన్లు

### మంగళవారం ఒక్కరోజే 4,400 రిజిస్ట్రేషన్లు



**హైదరాబాద్, మార్చి 24 మీడియా టుడే**
సర్కారుకు ప్రతియేటా రూ.15 వేల కోట్ల ఆదాయం తెచ్చి పెట్టేశాఖ.. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ. కానీ, ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం ఉమ్మడి రాష్ట్రంలో 2001లో కొనుగోలు చేసిన సర్వర్‌నే వినియోగిస్తున్నారు. నాటి సర్వర్‌నే ఇప్పటికీ వినియోగిస్తుండటంతో తరచుగా అది మొరాయిస్తోంది. మంగళవారం ఉదయం 10 గంటలకు స్లాట్ బుక్ చేసుకున్న వినియోగదారులు వచ్చేసరికి సర్వర్ పని చేయట్లేదని సిబ్బంది చెప్పడంతో అసహనానికి గురయ్యారు. నారపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. సర్వర్ మొరాయించిందని రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్‌లందరి నుంచి ఫోన్లు రావడంతో రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ కార్యాలయం, నానక్‌రాం గూడలోని స్టేట్ డేటా సెంటర్ అధికారుల మధ్య ఫోన్ సంభాషణల్లో సర్వర్ రీస్టార్ట్ అయిందని తేలింది. ఎట్టకేలకు మధ్యాహ్నం 12.30 గంటలకు సర్వర్ పని చేయడంతో రిజిస్ట్రేషన్లు మొదలయ్యాయి. ఉదయం, మధ్యాహ్నం స్లాట్‌లు బుక్ చేసుకున్న వారంతా ఒక్కసారే రావడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు కిటకిటలాడాయి. మంగళవారం ఒక్కరోజే 4,400 రిజిస్ట్రేషన్లు జరిగాయి. కొన్ని ప్రాంతాల్లో రాత్రి 10 గంటల వరకూ రిజిస్ట్రేషన్లు జరిగాయని సమాచారం. 10-15 నిమిషాల్లో పూర్తవుతుందనుకున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తికి ఆరేడు గంటలు పట్టింది. 2 గంటల పాటు రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన

### 6 గ్యారంటీలకు చట్టబద్ధతను

# వదలిపెట్టబోం

**హైదరాబాద్, మార్చి 24 మీడియా టుడే**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టి మళ్లించేందుకు ఎన్ని ప్రయత్నాలుచేసినా, ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత అంశాన్ని తాము వదలిపెట్టబోమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. అసెంబ్లీ లాబీలో.. ఫార్ములా-ఈ రేసు, టీడీఆర్ ప్రక్రియ, నియోజకవర్గాల పునర్విభజన వంటి పలు అంశాలపై స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షంపై అక్రమ కేసులు బనాయిస్తోందని మండిపడ్డారు. ఫార్ములా-ఈ రేసు వ్యవహారంలో అభూత కల్పనలు సృష్టిస్తోందని విమర్శించారు. "ఈ ప్రాజెక్టు వల్ల వారం రోజుల్లోనే రాష్ట్రానికి రూ.700కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగిందని అంతర్జాతీయ సంస్థలే నివేదికలిచ్చాయి. మేము పంపిన రూ.45కోట్లు అక్కడి బ్యాంకులో భద్రంగా ఉన్నాయి. కానీ ప్రభుత్వం మాత్రం రూ. 700 కోట్ల కుంభకోణం అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది." అని ఆయన వివరించారు. రాష్ట్రంలో టీడీఆర్



(ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్) పేరిట అతిపెద్ద కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. టీడీఆర్ ప్రక్రియను సీఎం రేవంత్ తన కుటుంబానికి ఓ 'ఏటీఎం'లా మార్చుకున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై సమగ్ర విచారణ జరిపిస్తామని హెచ్చరించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు పాపారావు లొంగుబాటు

**చర్ల, మార్చి 24: మీడియా టుడే** మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పాపారావు మంగళవారం ఛత్తీస్‌గఢ్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. దండకారణ్యం నుంచి తుపాకులతో వచ్చిన పాపారావు అతని బృందాన్ని బలగాలు ప్రత్యేక బస్సులో జగదల్‌పూర్ తరలించాయి. బుధవారం ఉపముఖ్యమంత్రి సమక్షంలో మొత్తం 18 మంది సభ్యులను మీడియాకు చూపనున్నారు. లొంగిపోయిన వారిలో ఏడుగురు మహిళలు ఉన్నట్టు తెలుస్తోంది. సుకుమా జిల్లా పుట్టపాడు గ్రామానికి చెందిన పాపారావు గత 25 ఏళ్లుగా మావోయిస్టు పార్టీలో పని చేస్తున్నారు. అతని భార్య ఊర్మిళ పామేడు ఏరియా కమిటీ కమాండర్‌గా పని చేస్తూ.. జనవరిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. పాపారావు 1997లో మావోయిస్టు పార్టీలో చేరి ప్రస్తుతం దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడిగా పని చేస్తున్నారు. అతనిపై సుమారు రూ.25 లక్షల రివార్డు ఉంది. 2010 తాడిమెట్లలో సీఆర్‌పీఎఫ్ బలగాలపై జరిగిన దాడిలో 76 మంది

### 50 శాతం పెంపు

# ఏ లెక్కన?



- దక్షిణాది అవసరం లేని కేంద్ర పాలన దిశగా కుట్ర
- ఉత్తరాది కోసమే లోక్‌సభ నియోజకవర్గాల పెంపు
- బీజేపీలోనూ దక్షిణాది వివక్ష.. సొంత నేతలకే అవమానం
- హోంశాఖ వంటి పదవులు దక్షిణాదికి ఎందుకివ్వరు?
- వెంకయ్య నాయుడిని రాష్ట్రపతిని ఎందుకు చేయలేదు?
- పార్టీ కోసం పనిచేసిన వ్యక్తిని ఢిల్లీ నుంచి ఎందుకు పంపించేశారు?
- ఢిల్లీలో జరిగిన చర్చా కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

**న్యూఢిల్లీ, మార్చి 24 మీడియా టుడే**
కేంద్ర ప్రభుత్వం ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య ఉద్దేశపూర్వకంగానే అంతరాన్ని పెంచుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేంద్రం ప్రతిపాదించిన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన దక్షిణాది రాష్ట్రాల ఉనికిని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన సీట్లను పెంచితే అభివృద్ధి చెందుతున్న దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని.. దీనిపై ఉమ్మడి పోరాటానికి దక్షిణాది రాష్ట్రాల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 50శాతం సీట్ల పెంపు వెనుక భారీ రాజకీయ కుట్ర ఉందని ఆరోపించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో భారీగా సీట్లు పెంచడం ద్వారా.. దక్షిణాది రాష్ట్రాల మద్దతు ఏమాత్రం అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగేలా బీజేపీ వ్యూహరచన చేస్తోందని పేర్కొన్నారు. దీనితో జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతల ప్రాతినిధ్యం, ప్రభావం నామమాత్రంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతమున్న నిష్పత్తి ప్రకారమే సీట్ల పెంపు జరగాలే తప్ప, దక్షిణాదిని శిక్షించేలా ఉండకూడదని స్పష్టం చేశారు. జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతలను బీజేపీ ఉద్దేశపూర్వకంగానే పక్కన పెడుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. "సీనియర్ నేత వెంకయ్యనాయుడిని ఢిల్లీ నుంచి ఎందుకు ఖాళీ చేయించారు? ఆయనను ఎందుకు రాష్ట్రపతి చేయలేదు? మొదటి నుంచీ పార్టీలో ఉన్న దక్షిణాది నేతలకు కేంద్ర హోం శాఖ వంటి కీలక పదవులు ఎందుకు ఇవ్వడం లేదు?" అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ హయాంలో టాప్-10 పదవుల్లో దక్షిణాది వారికి చోటు దక్కలేదని, ఇది రాజకీయ వివక్షకు నిదర్శనం కాదా? అని నిలదీశారు.

**సబర్మతికి సహకారం.. మూసీకి అడ్డంకులా?**

తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడంలో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని రేవంత్ విమర్శించారు. మోదీ దేశానికి ప్రధానిలా కాకుండా కేవలం గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్‌లా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తె మెచ్చుకుంటారని.. హైదరాబాద్‌లో మూసీ ప్రాజెక్టు చేపడుతుంటే అడ్డుకుంటుండటం ఏ రకమైన న్యాయమని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిందని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. తాము ఆర్థిక వనరుల కొరత ఉన్నా ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అటు బీఆర్ఎస్ను, ఇటు బీజేపీని రెండింటినీ ఓడించి తీరుతామని చెప్పారు. తెలంగాణలో ఉన్న సంప్రదాయం ప్రకారం.. ప్రజలు తనకు 2024 నుంచి 2034 వరకు అవకాశం ఇస్తారని పేర్కొన్నారు. కాగా, తెలంగాణ నుంచి కాంగ్రెస్ తరపున రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ ఇచ్చిన తేనీటి విందుకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, సురేశ్ షెట్కార్, రఘువీర్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, కాంగ్రెస్ నేత రోహిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### క్రైస్తవంలోకి మారితే

# ఎస్సీ హోదా రద్దే!



**న్యూఢిల్లీ, మార్చి 24 మీడియా టుడే**
షెడ్యూల్డ్ కులాల(ఎస్సీ)కు చెందిన వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారితే.. అతడి ఎస్సీ హోదా తక్షణమే పూర్తిగా రద్దవుతుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. తాను ఎస్సీనని అతడు చెప్పుకోజాలడని.. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అతడికి వర్తించదని సంచలన తీర్పు ఇచ్చింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గత ఏడాది ఏప్రిల్ 30న వెలువరించిన తీర్పును జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్‌వీ అంజారియాతో కూడిన ధర్మాసనం మంగళవారం సమర్థించింది. ఏపీలోని బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో చింతాడ ఆనంద్ అనే పాస్టర్.. అక్కల రామిరెడ్డి అనే వ్యక్తిపై 2021లో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంలోని 3(1ఆర్), 3(1ఎస్), 3(2వీఏ) సెక్షన్ల కింద.. ఐపీసీ 341, 506, 323 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నమోదు చేశారు. తాను ఓ గ్రామంలో పాస్టర్ విధులు నిర్వహిస్తుండగా.. ఆదివారం ప్రార్థనల్లో ఉండగా రామిరెడ్డి తనపై దాడిచేశారని ఆరోపించారు. పలు సార్లు దాడికి పాల్పడ్డారని.. చంపుతానని తనను, తన కుటుంబాన్ని బెదిరించారని.. కులం పేరుతో తమను దూషించారని తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు పూర్తయి చార్జిషీటు కూడా దాఖలైంది. తనపై కేసును కొట్టివేయాలని కోరుతూ రామిరెడ్డి ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. తనపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ఫిర్యాదీ చింతాడ ఆనంద్ క్రైస్తవంలోకి మారారని.. పాస్టర్‌గా పనిచేస్తున్నారని.. ఎస్సీనని చెప్పుకోవడానికి వీల్లేదని తెలిపారు. హిందూమతాన్ని ఆచరించే వ్యక్తిని తప్ప మరెవరినీ ఎస్సీగా పరిగణించడానికి వీల్లేదని.. 1950నాటి రాజ్యాంగ ఉత్తర్వులు (ఎస్సీ) ఈ విషయాన్ని స్పష్టంగా చెబుతున్నాయని పేర్కొన్నారు. అయితే ఆనంద్ తదితర ప్రతివాదులు మాత్రం కేసు దర్యాప్తు పూర్తయిందని. పది మంది సాక్షుల వాంగ్మూలాలతో చార్జిషీటు కూడా వేశారని తెలిపారు. చింతాడ ఆనంద్ ఎస్సీ అని, హిందూమాదిగ కులానికి చెందినవారని పిట్టలవానిపాలెం మండల తహశీల్దారు కులధ్రువీకరణ పత్రం కూడా ఇచ్చారని.. ఆనంద్‌కు ఎస్సీ, ఎస్టీ చట్టం రక్షణను నిరాకరించలేరని వాదించారు. హైకోర్టు దీనిపై స్పందిస్తూ.. ఆయన ఎస్సీ కులధ్రువీకరణ పత్రం కలిగి ఉండడం.. ఆంధ్రప్రదేశ్ కులధ్రువీకరణ పత్రాల జారీ చట్టంలోని ఐదో సెక్షన్ కింద సంబంధిత అధికారులు విచారణ చేపట్టాల్సిన అంశమని తెలిపింది. క్రైస్తవంలోకి మారాక ఆయన కులధ్రువీకరణ పత్రాన్ని రద్దుచేయనంత మాత్రాన ఎస్సీ, ఎస్టీ చట్టం కింద ఆయనకు రక్షణ లభించదని తేల్చిచెప్పింది. గత ఏడాది రామిరెడ్డిపై అభియోగాలను కొట్టివేస్తూ న్యాయమూర్తి ఎన్.హరినాథ్ తీర్పు ఇచ్చారు.

### పునర్విభజనపై కాంగ్రెస్

# తప్పుడు ప్రచారం

### జనాభా, ప్రాంతం ప్రాతిపదికన పునర్విభజన జరగదు: రాంచందర్‌రావు

**హైదరాబాద్, మార్చి 24 మీడియా టుడే**
నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్)పై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు మండిపడ్డారు. జనాభా, ప్రాంతం ప్రాతిపదికన పునర్విభజన జరగదని, ఈ ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గే పరిస్థితి ఉండబోదని స్పష్టం చేశారు. "నియోజకవర్గాల పునర్విభజన అనేది ప్రతీసారి జనగణన తర్వాత జరిగే రాజ్యాంగబద్ధ ప్రక్రియ... జనగణన పూర్తయిన తర్వాత డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, నియోజకవర్గాల పునర్విభజన చేస్తారు. అయితే డీలిమిటేషన్ జనాభా ఆధారంగా మాత్రమే జరుగుతుందని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది... దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని, ఉత్తరాది రాష్ట్రాలకు లాభం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ, ఇండీ కూటమి చేస్తున్న



ప్రచారం పూర్తిగా అబద్ధం... డీలిమిటేషన్ ప్రక్రియలో దక్షిణ రాష్ట్రాల సీట్లు తగ్గే పరిస్థితి లేదు... న్యాయంగా, సమానంగా అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం పెరుగుతుంది..." అని ఆయన వివరించారు.

# ప్రాణం అంచున నిలిచిన తల్లి శిశువు

## యశోద మలక్ పేట్ వైద్యుల సమయోచిత చికిత్స తో ఇరువురి ప్రాణాలు సురక్షితం




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ప్రాణాలకు ముప్పుగా మారే అత్యంత క్లిష్ట గర్భధారణను విజయవంతంగా నిర్వహించి, ముందుగానే జన్మించిన శిశువును సైతం సురక్షితంగా కాపాడిన ఘటన వైద్య రంగంలో విశేషంగా నిలిచింది. అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న గర్భిణి,అలాగే పుట్టిన వెంటనే శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొన్న ప్రీటర్మ్ శిశువును యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ,మలక్పేట్ వైద్యులు తమ నైపుణ్యం, అత్యాధునిక సాంకేతికతతో కాపాడారు. 32 ఏళ్ల గర్భిణికి బైకోర్నుయేట్ యూటరస్, షార్ట్ సర్విక్స్, మధుమేహం, థైరాయిడ్, రక్తహీనత వంటి అనేక క్లిష్ట సమస్యలు ఉండటంతో పాటు గతంలో గర్భధారణలో ఇబ్బందులు ఎదురైన చరిత్ర ఉండటంతో ఈ కేసు వైద్యులకు సవాలుగా మారింది. గర్భస్రావం లేదా ముందస్తు ప్రసవం జరిగే ప్రమాదం ఉన్న నేపథ్యంలో, డా. జ్యోత్స్న ఆధ్వర్యంలోని వైద్య బృందం సమయానికి స్పందించి అత్యాధునిక లాపరోస్కోపిక్ అబ్డామినల్ సర్క్లాజ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. అలాగే బ్లాడర్ డిసెక్షన్, సిస్టోస్కోపీ, యూరెటరోస్కోపీ వంటి ప్రక్రియలను కూడా సమర్థవంతంగా పూర్తి చేశారు. రోగిలో ఉన్న రక్తహీనతను తగ్గించేందుకు రక్తం ఎక్కించడంతో పాటు, నిరంతర ఫీటల్ మానిటరింగ్ ద్వారా గర్భస్థ శిశువు ఆరోగ్యాన్ని కాపాడారు. తరువాత 34 వారాల్లో గర్భిణికి ఫీటల్ డిస్ట్రెస్ ఏర్పడటంతో అత్యవసర సిజేరియన్ ద్వారా శిశువును ప్రసవించారు. 2.13 కిలోల బరువుతో జన్మించిన శిశువుకు పుట్టిన వెంటనే శ్వాస సమస్యలు తలెత్తడంతో ఎన్ ఐ సి యు లో చేర్పించి ప్రత్యేక చికిత్స అందించారు. డా. సత్యప్రియ సాహూ పర్యవేక్షణలో శిశువుకు సి పి ఎ పి ద్వారా శ్వాస సహాయం, జాండీస్‌కు ఫోటోథెరపీ, హైపోకాల్సీమియాకు మందులు అందించడంతో శిశువు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. కేవలం 38 గంటల్లోనే శ్వాస సమస్య తగ్గిపోవడం, క్రమంగా తల్లిపాలను స్వీకరించడం ప్రారంభించడం, ఎటువంటి ఇన్ఫెక్షన్ లక్షణాలు కనిపించకపోవడం వైద్యులను ఆనందానికి గురి చేసింది. చికిత్స అనంతరం తల్లి, శిశువు ఇద్దరినీ స్థిర ఆరోగ్య పరిస్థితిలో డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా డా. జ్యోత్స్న మాట్లాడుతూ, "ఇలాంటి క్లిష్ట గర్భధారణలను సమయానికి గుర్తించి సరైన శస్త్రచికిత్స చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు" అన్నారు. డా. సత్యప్రియ సాహూ మాట్లాడుతూ, "ప్రీటర్మ్ శిశువులకు తక్షణమే సరైన చికిత్స అందిస్తే ప్రమాదాలను అధిగమించవచ్చు" అని తెలిపారు. యశోదా ఆసుపత్రి యాజమాన్యం తెలిపిన ప్రకారం, అత్యాధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం, సమన్వయంతో కూడిన చికిత్స విధానాల వల్ల ఇలాంటి క్లిష్ట కేసులను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నామని మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి అభినందించిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 24 :**

ఇటీవల సిద్ధిపేట జిల్లా నర్మెట్ట సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "రైతు భరోసా" నిధులను విడుదల చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. నర్మెట్ట బహిరంగ సభలో రైతు భరోసా కింద తొలి విడుతగా ఎకరం వరకు వ్యవసాయ భూములు కలిగి ఉన్న 70 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 3,600 కోట్లు డబ్బు జమకానుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అభినందనలు వెల్లువలా వచ్చిపడుతున్నాయి. అందులో భాగంగానే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్ ప్రభృతులు మంగళవారం మర్యాద పూర్వకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అభినందనలు తెలియజేశారు. రైతు భరోసా నిధుల విడుదలపై ఉగాది పర్వదినాన తీపి



కబురు అందించిన ప్రభుత్వం నర్మెట్ట సభలో వాటికి మీటనొక్కి విడుదల చేయడం ద్వారా మాటనిలుపుకున్నారంటూ రేవంత్ రెడ్డిని అభినందలతో ముంచెత్తారు.

# రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు చేయొద్దు

## కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి - కోదాడ పట్టణంలో ఆపరేషన్ రోప్ - స్పెషల్ డ్రైవ్.




**కోదాడ, మార్చి 24 (మీడియా టుడే)–:**

జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ పట్టణంలో ప్రజల, వాహనదారుల సౌకర్యార్థం సూర్యాపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఆపరేషన్ రోప్ కార్యక్రమం చేపట్టడం జరిగినదని కోదాడ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి అన్నారు. దీనిలో భాగంగా మంగళవారం కోదాడ పట్టణంలో పలు ప్రధాన రోడ్డు లలో ఉన్న ఆక్రమణలను మున్సిపాలిటీ అధికారులతో కలిసి తొలగించారు. అలాగే రోడ్డు పై ఉన్న మట్టి కుప్పలు, చెత్తను, రాళ్ళను తొలగించి రోడ్డు సక్రమంగా కనిపించేలా వినియోగించేలా చేశారు. ముఖ్య పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి, ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ప్రమాదాలు జరగకుండా చేయడం, ఆక్రమణలు, అనధికారిక పార్కింగ్ తొలగించడం, వాహనాలు క్రమపద్ధతిలో వెళ్లడం అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో ఆపరేషన్ రోప్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ప్రజలు, వాహనదారులు, వ్యాపారులు సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

# పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బీటీపీఎస్ ఉద్యోగి అమీర్ ఖాన్‌కు కాంస్య పతకం

**మణుగూరు,మార్చి 24(మీడియా టుడే);**

రాజస్థాన్ రాష్ట్రంలో నిర్వహించిన 47వ ఆల్ ఇండియా ఎలక్ట్రిసిటీ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో టీజీ జెన్కో తరపున బీటీపీఎస్ ఉద్యోగి అమీర్ ఖాన్ (ఆర్టిజన్) ప్రతిభ కనబరిచారు.105 కిలోల విభాగంలో పాల్గొన్న ఆయన తృతీయ స్థానాన్ని సాధించి కాంస్య పతకం అందుకున్నారు.ఈ సందర్భంగా బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్న అమీర్ ఖాన్‌ను అభినందించి సత్కరించారు.అనంతరం మాట్లాడుతూ, ఆల్ ఇండియా స్థాయిలో టీజీ జెన్కో బీటీపీఎస్ నుండి పాల్గొని పతకం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. సంస్థ క్రీడాకారులు, కళాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి విజయాలు సాధించి సంస్థకు కీర్తి తేవాలని ఆకాంక్షించారు.ఉద్యోగులను సంస్థ కుటుంబ సభ్యులుగా భావిస్తూ వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. మురళీకృష్ణ (ఎస్ ఈ /ఖడ్మిన్ ), శ్రీనివాసరావు ( డి వై .సిసీఏ) లు క్రీడాకారుడిని అభినందించారు.ఈ



కార్యక్రమంలో క్రీడా కార్యదర్శి కల్తీ నరసింహారావు, సత్యనారాయణమూర్తి ,దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి మహిళా సమితి చేయూత

## పీవో బి. రాహుల్ చేతుల మీదుగా విద్యార్థినికి ల్యాప్టాప్ అందజేత

**భద్రాచలం ,మార్చి 24(మీడియా టుడే);**

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువుపై మక్కువతో కష్టపడి ఎంబీబీఎస్ చదువుతున్న ఉయ్కే సింధుకు మహిళా సమితి ఆధ్వర్యంలో ల్యాప్టాప్ అందజేయడం అభినందనీయమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో మహిళా సమితి సభ్యులు పీవో చేతుల మీదుగా సింధు తల్లిదండ్రులు వెంకటలక్ష్మి, బాబు లకు ల్యాప్టాప్ అందించారు.ఈ సందర్భంగా బి. రాహుల్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సింధు చదువుపై చూపుతున్న ఆసక్తి గొప్పదని,బాలిక ప్రతిభను గుర్తించి మహిళా సమితి సభ్యులు ముందుకు వచ్చి ల్యాప్టాప్ అందించడం ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో మెడికల్ విద్యలో




డిజిటల్ సదుపాయాలు కీలకమని, ఈ ల్యాప్టాప్ ద్వారా ఆన్లైన్ క్లాసులు, అధ్యయనం మరింత సులభమవుతుందని చెప్పారు.భద్రాచలం మహిళా సమితి చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని, పేద విద్యార్థులకు విద్యలో సహాయం చేయడం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన అన్నారు. సింధు భవిష్యత్తులో మంచి డాక్టర్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సహాయం ఆమె జీవితంలో ఒక ముఖ్యమైన మలుపుగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, బీఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ జి, కార్యదర్శి మాధవి మురళీకృష్ణ, సుభాషిని చంగల్ రావు

# అర్ధరాత్రి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

**మందమర్రి / మీడియా టుడే మార్చి 24 2026:**

అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో అర్ధరాత్రి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి ,తోట సురేందర్ లు మండిపడ్డారు. ఎవరైనా స్వేచ్ఛగా తమ నిరసనలు తెలుపవచ్చని, సీఎం రేవంత్ రెడ్డి మాటలు, మాటల వరకే పరిమితం అయ్యాయిని, ఇలాంటి అక్రమ అరెస్టుల ద్వారా ప్రజా వ్యతిరేకత నుండి ప్రభుత్వం తప్పించుకోలేదని,బిఆరెస్ పార్టీ తరుపున ప్రభుత్వాన్నీ హెచ్చరించారు. అక్రమ అరెస్టుల ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నో రోజులు నడపలేరని, ప్రభుత్వం ఇకనైనా మేల్కొని 6 గ్యారంటీలకు చట్టబద్ధత ,420 హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అర్ధరాత్రి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి ,తోట సురేందర్, మాస్ వెంకటేష్ ,అఖిలేష్ పాండే, మొగరం శీను, ఉప్పాల సత్యనారాయణ ముందస్తుగా మందమరి పోలీసులు అరెస్ట్ చేశారని తోట సురేందర్ తెలిపారు.

లోకదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి :

# టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్

**టేక్మాల్: మార్చ్ 24 ( వీడియో టుడే) టేక్మాల్**




ఈనెల 28న నిర్వహించే జాతీయ లోక్ ఆధాలాత్ ను సద్వినియోగం చేసుకోవాలని టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు టేక్మాల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ లోక్ అదాలత్లో రాజీకి తగిన కేసులను కక్షిదారులు, అర్జీదారులు ఇరువురు రాజీ అయితే తొలగించుకోవచ్చు అన్నారు. దీంతోపాటు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఈ–పెట్టి కేసులు తక్కువ జరిమానాతో తొలగించుకోవచ్చు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని తేదీ 24–28 వరకు అల్లాదుర్గం కోర్టులో నిర్వహించడం జరుగుతుందని, ఈ సదాకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టేక్మాల్ ఎస్సై కోరారు. పూర్తి వివరాలకు పోలీస్ స్టేషన్ గల ఈ నెంబర్లకు 8712657885, 8712657918 సంప్రదించాలన్నారు.

# పార్టీలకతీతంగాగ్రామఅభివృద్ధికికృషి చేస్తా

## అనాసాగరం గ్రామపంచాయతీ సర్పంచ్ బొడ్డు రాంబాబు

**నేలకొండపల్లి మార్చి 24 మీడియా టుడే**



నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామపంచాయతీ సర్పంచ్ బొడ్డు రాంబాబు. గత వారం రోజులుగా గ్రామంలోని సైడ్ కాలువల్లో పేరుకపోయిన చెత్తచే దారాన్ని జెసిబి తో తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ. గ్రామ ప్రజల అధికారుల సహకారంతో. గ్రామాన్ని పార్టీలక తీతంగా అభివృద్ధి చేస్తానని ఆయన చెప్పారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అందుకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీ అని ఎన్నికల అయిన తర్వాత అనాసాగరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. గత కొద్దిరోజుల క్రితం గ్రామంలో తాగునీటి బోరు చెడిపోవడంతో గ్రామంలో నీటి సమస్య రాకుండా వెంటనే బాగు చేయించామని ఆయన చెప్పారు. సైడ్ కాలువలు తీసేటప్పుడు ఇంటి యజమానులు గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని రాంబాబు కోరారు.

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

## గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

( గరిడేపల్లి మీడియా టుడే మార్చి2)





మండల పరిధిలోని పిహెచ్సి ఉద్యోగులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పనికి ఆహార పథకం సిబ్బంది ప్రజలు టీబీ నిర్మూలన కోసం ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ మాట్లాడుతూ క్షయ వ్యాధి అనేది మైకో బ్యాక్టీరియం ట్యూబర్ క్యూలోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే ఒక అంటూ వ్యాధి అని ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుందని కానీ శరీరంలో ఇతర భాగాలకు కూడా వ్యాపించవచ్చని గాలి ద్వారా ఒకరి నుండి మరొకరికి సోకే ఈ వ్యాధిని సరైన వైద్యం మరియు క్రమబద్ధమైన మందులు వాడటం ద్వారా పూర్తిగా చికిత్స చేయవచ్చు అని అన్నారు క్షయ వ్యాధి వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు క్షయ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పౌష్టికాహారం తీసుకోవాలి క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ రోగనిరోధక శక్తిని పెంచుకోండి దగ్గు లేదా తుమ్ము వచ్చినప్పుడు మాస్కు ధరించడం గాలి వెళ్తురు బాగా ఉండే చోట ఉండటం వంటి జాగ్రత్తలు తీసుకుంటే క్షయ వ్యాధిని వ్యాప్తి చెందకుండా అరికట్టడంలో సహాయపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు ప్రజలు పాల్గొన్నారు.

మీడియా టుడే
బుధవారం, మార్చి 25, 2026

# శీతల తండా సోమల తండాలో సీసీ రోడ్ల నిర్మాణం

**మాజీ జెడ్పిటిసి బచ్చలకూరి మట్టయ్య, గుగులోతు లక్పతి నాయక్**



**( గరిడేపల్లి మీడియా టుడే మార్చి 24 )**

గరిడేపల్లి మండలం శీతల తండా గ్రామపంచాయతీ సోమల తండా గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి విచ్చేసిన బచ్చలకూరి మట్టయ్య మాజీ జెడ్పిటిసి గుగులోతు లక్పతి నాయక్ శితల తండా సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ శౌరీ, మరియు వార్డ్ మెంబర్లు హుస్సేన్ ,నీలావతి, కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు ,గుగులోతు వెంకటేశ్వర్లు, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు మిట్టా నాయక్, గుగులోతు నాగరాజు నాయక్, భ చ్చలకూరి కృష్ణ ప్రసాద్ గుగులోతు బాబు నాయక్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాణోతు శోభన్‌లిశ్రీ గుగులోతు చందర్ గుగులోతు రాజేష్ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ డిఎంహెచ్ఓ చేతులు మీదుగా ఉత్తమ డాక్టర్‌గా అవార్డు

**డాక్టర్ వి నరేష్**



( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 24 )

గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న డాక్టర్ వి నరేష్ కి ఉత్తమ వైద్యసేవలు అందించినందుకు గాను ఈరోజు కలెక్టర్ మరియు డీఎంహెచ్ఓ చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ గా అవార్డును అందుకున్నారు. టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న కొత్తగూడెం గ్రామంలో గత మూడు సంవత్సరాల నుండి ఒక్క టిబి కేసు కూడా నమోదు కాలేదు కావున కొత్తగూడెం గ్రామాన్ని టిబి ఫ్రీ విలేజ్ గా ప్రకటించడం జరిగింది. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన టిబి కేసులకు సకాలంలో మందులు అందజేయడం మరియు ఫాలోఅప్స్ చేయించడం, అదేవిధంగా వారికి పౌష్టికాహారం కిట్టును అందజేయడం, క్షయ వ్యాధిని నయం చేయడం అన్ని విభాగాలలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించినందుకు గాను మరియు అన్ని జాతీయ కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించినందుకు గాను డాక్టర్ కి ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు గరిడేపల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# బాలికలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి, సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా అనీమియా నివారణ సాధ్యమవుతుంది

**మున్సిపల్ చైర్‌పర్సన్ సుధ బాలకృష్ణ**




**మిర్యాలగూడ, మార్చి 24 (మీడియా టుడే):**

అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమం ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్ డా. జి అంజయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినులకు అనీమియా పై అవగాహన కల్పించారు. డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలకృష్ణ, స్కూల్ హెడ్‌మిస్ట్రెస్ విజయకుమారి, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆధునిక సాంకేతికతతో కేవలం యంత్రంపై చేయి ఉంచడం ద్వారా విద్యార్థినుల రక్త పరీక్షలు (అనీమియా నిర్ధారణ) నిర్వహించి, వెంటనే రిపోర్టులు తెలుసుకునే సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించే విధంగా పని చేయాలి

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**




**నల్లగొండ, మార్చి 24 (మీడియా టుడే):**

నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని తిప్పర్తి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, స్టేషన్ పరిధిలోని పరిస్థితులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్ విభాగం, లాక్ అప్, ఎస్.హెచ్.ఓ గది తదితర విభాగాలను జిల్లా ఎస్పీ పరిశీలించి, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసి, కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించరాదని సూచించారు. దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్రంగా విచారణ చేసి, చట్ట ప్రకారం నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతిరోజూ తమ పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజా ఫిర్యాదులపై ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణ స్పందన చూపాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బ్లూ కోల్ట్, పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతిరోజూ తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సారించి, మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్, డయల్ 100 సేవల వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి, తిప్పర్తి ఎస్ఐ శంకర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి పన్ను భారాలు తగ్గించకపోతే ఆందోళన తీవ్రతరం

**నున్నా నాగేశ్వరరావు- సిపిఎం ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ ముందు భారీ ధర్నా**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : నగర ప్రజలపై వేస్తున్న ఇంటి పన్ను ఆర్థిక భారాలను వెంటనే తగ్గించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని సి పి ఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. సి పి ఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ముందు మంగళవారం భారీ ధర్నా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొంగల తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ అనంత్ ప్రయివేటు లిమిటెడ్ అనే సంస్థకు ఆస్తి పన్నులు వేసే అధికారం కట్టబెట్టడం వెనుక మతలబు ఏమిటో ఖమ్మం నగర ప్రజలకు కమిషనర్, మేయర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో వేస్తున్న ఆస్తి పన్నులపై అనేక అవకతవకలు జరిగే అవకాశం ఉంది అని వెంటనే గత పాలసీ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఇంటి పన్నులపై పాత జీ ఓ ఉత్తర్వులను పక్కన బెట్టి మరీ క్రమబద్ధీకరణ పేరుతో ఎడాపెడా నగర ప్రజలపై ఇంటి పన్నులు వేసి వసూలు చేస్తున్నారు అని ఆరోపించారు. ప్రస్తుతం వస్తున్న ఇంటి టాక్స్ బిల్లులు చూసి సామాన్య, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. పన్నులు వేసే విధానాన్ని పలు సర్కిల్ గా విభజన చేసి మరీ టాక్స్ లు వేయడం అనాలోచిత నిర్ణయం అని దుయ్యబట్టారు. పన్నులపై వడ్డీ పేరుతో మరింతగా అపరాధ రుసుం వేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు పైగా ఈ సంవత్సరం ఏప్రిల్ ఫస్ట్ నుంచి మరింత ఇంటి పన్నులు పెరుగుతాయి అని మీడియా వస్తున్న వార్తలపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సంస్కరణలకు ఆమోదం తెలిపి క్రమక్రమంగా ప్రజలపై వివిధ రూపాల్లో ఆర్థిక భారాలు వేసే పనిలో పడింది అని ఆరోపించారు. చెత్త పన్ను, నీళ్ళ పన్ను, ఇంటి పన్ను ఇలా భారాలు వేయడం ప్రయివేటీకరణ లో భాగమే



అని విమర్శించారు. తక్షణమే ఖమ్మం కార్పొరేషన్ అధికారులు, కమీషన్, మేయర్, మంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకొని నగర ప్రజలకు ఇంటి పన్నుల భారాలు నుంచి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఈ సమస్యపై ప్రభుత్వం స్పందించకపోతే నగర ప్రజలను సమీకరించి ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ కె శ్రీనివాసురావు, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ ధర్నా వద్దకు వచ్చి వినతిపత్రం తీసుకున్నారు. వారు మాట్లాడుతూ పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్య పరిష్కారం కోసం తమ ప్రయత్నం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, టి విష్ణు, ఎం ఎ.జబ్బర్,భుక్యా శ్రీనువాసురావు, ఎస్ కె.మీరా సాహెబ్, ఎస్ నవీన్ రెడ్డి, పి రమ్య , ఎస్ కె.నాగులు మీరా , బోడపట్ల సుదర్శన్, ఉపేంద్ర, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి నాగసులోచన, కార్పొరేటర్లు యర్రా గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్‌లలో పవర్ స్టాక్‌తో దగా

**నార్మల్ లేదని పవర్ పెట్రోల్ సిండికేట్ తో అమ్మకం**

**వాహనాదారులపై లీటర్ పెట్రోల్ కు రూ.10 అదనపు బాదుడు**

**కన్నెత్తి చూడని పౌరసరఫరాల శాఖ అధికారులు**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : నగరంలో యుద్ధాన్ని సాకుగా చూపి నార్మల్ పెట్రోల్ లేదని, పెట్రోల్ బంక్ ల యజమానులు సిండికేట్ గా మారి బలవంతంగా పవర్ పెట్రోల్ అంటగాడుతూన్నారు.దింతో వాహనదారుల పై లీటర్ పెట్రోల్ పై రూ.10 లు అదనపు బాదుడు చేస్తున్నారు. దింతో సామాన్య,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వాహనాదారుల జేబుకు చిల్లు పెడుతున్నారు. పౌరసరఫరాల శాఖ అధికారులు కన్నెత్తి చూడక పోవడంతో పవర్ పెట్రోల్ వ్యాపారాన్ని సజావుగా సాగిస్తున్నారు.బంక్ లోకి పెట్రోల్ నిమిత్తం వచ్చే వాహనదారులు నార్మల్ పెట్రోల్ లేదని, బంక్ లో వర్కర్లు చెప్పడంతో చేసేదేమీ లేక వెనక్కి తిరిగి వెళ్లలేక.. ఆర్థిక భారం ఉన్నప్పటికీ పవర్ పెట్రోలు వాహనాలలో పోయించుకుని వెళ్తున్నారు.ఒక బంక్ లో నార్మల్ పెట్రోల్ లేదంటే పర్వలేదనుకోవచ్చు, కానీ అన్ని పెట్రోల్ బంక్ లలో ఇదే తంతు కొనసాగుతోంది.ప్రధానంగాపాండురంగ పురం లోని హెచ్ పి,భారత్ రెండు పెట్రోల్ బంక్ లలో కూడా పవర్ పెట్రోల్ వ్యాపారం సాగిస్తున్నారు.పవర్ పెట్రోల్ పోయించ౯కున్న వాహనదారులకు పాయింట్లు తగ్గడంతో పాటు డబ్బులు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిటీలోని అన్ని బంక్ లలో పవర్ పేరుతో యజమానులు ఇబ్బందులకు గురిచేయండం విస్మయం కలిగిస్తోంది. అవసరం లేకున్నా పవర్ పెట్రోల్ కొనుగోలు చేయాల్సి వస్తోందని బండ్ల యజమానులు ఆలోచనలో పడుతున్నారు. ముందస్తు ప్రణాళిక లేకుండా నార్మల్ పెట్రోల్ దిగుమతి చేసుకోకుండా,బంక్ ల యజమానులు ఇలాంటి ధోరణికి తెరలేపడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తక్షణమే సివిల్ సప్లై అధికారులు బంక్ లు తనిఖీ చేసి,నార్మల్ పెట్రోల్ స్టాక్ వివరాల పై ఆరా తీయాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# డాక్టర్ కొమరం లక్ష్మణరావుకు ఘన సన్మానం

**- శుభాకాంక్షలు తెలిపిన..సర్పంచ్ ,ఉప సర్పంచ్ లు**

**మణుగూరు ,మార్చి 24(మీడియా టుడే);**

మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ కొమరం లక్ష్మణరావు ఇటీవల డాక్టరేట్ సాధించిన సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్‌లు కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ ససందర్భంగా వారు మాట్లాడుతూ ,వ్యవసాయ రంగంలో సేవలందిస్తూ డాక్టరేట్ సాధించడం గొప్ప విషయమని కొనియాడారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందిస్తూ, పంటల అభివృద్ధికి కృషి చేస్తున్న లక్ష్మణరావు మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఆయన సాధించిన విజయంతో మండలానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని అన్నారు.అనంతరం పలు పంచాయతీల సర్పంచులు,ఉపసర్పంచ్ లు కారం



పూజ, జగడి ప్రసాద్, గాండ్ల సురేష్,మహేష్‌లు అభినందనలు తెలిపారు .డాక్టర్ కొమరం లక్ష్మణ రావు సాధించిన విజయంతో మండలానికి గౌరవం పెరిగిందని, ఇలాంటి విజయాలు మరింతమంది యువతకు ప్రేరణగా నిలుస్తాయని సమితి సింగారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గాండ్ల సురేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి. తాతారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్రి చలపతిరావు, బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ, తోటకూర గోపయ్య, కారం భద్రయ్య, ఎస్కే ఇస్మాయిల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

బుధవారం, మార్చి 25, 2026

# టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వామ్యులు కావాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్ - బోయిన్ పల్లి మండలం కొదురుపాక పీహెచ్ సీలో ప్రపంచ టీబీ నివారణ దినోత్సవం**

**పేషెంట్లకు పోషకాహార కిట్ల పంపిణీ - ఉత్తమ వైద్య సేవలు అందించిన వైద్యులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 24** :టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.ప్రపంచ టీబీ నివారణ దినోత్సవాన్ని బోయిన్ పల్లి మండలం కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ)లో మంగళవారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా 15 మంది టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు పంపిణీ చేశారు. అలాగే టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించిన 20 గ్రామాల కార్యదర్శులు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు, ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించి, శాలువాతో సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొబైల్ ఎక్స్ రే యంత్రం ద్వారా జిల్లాలోని 42 గ్రామాల్లో మొత్తం 100 రోజుల్లో చేయనున్న వ్యాధి నిర్ధారణ పరీక్షల ప్రోగ్రామ్ ను కలెక్టర్ ప్రారంభించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేశారు.కలెక్టర్ మాట్లాడారు. " ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక "లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వ తేదీ వరకు అన్ని శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులతో సేవలు అందిస్తున్నామని వివరించారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు సైతం వైద్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. " టీబీ ముక్త్ భారత్ అభియాన్ " లో భాగంగా జిల్లాలో టీబీ నిర్ధారణ ఆరోగ్య పరీక్షలు మొబైల్ వాహనం, ఎక్స్ రే యంత్రం ద్వారా ప్రణాళిక ప్రకారం చేస్తారని, మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. మెరుగైన వైద్య సేవల కోసం జిల్లా, ఇతర ఆసుపత్రులకు తరలించి వైద్యం అందించాలని సూచించారు. టీబీ బాధితులకు ప్రతి నెలా రూ. వెయ్యి ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తున్నదని వెల్లడించారు. పేషెంట్లు కచ్చితంగా మందులు వాడుతూ.. పోషకాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 360 మందికి పోషకాహార కిట్లు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారుసమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిత, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్ర బాబు, వైద్యులు శంకర్, సత్యనారాయణ, ఆనంద్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ రేణు ప్రియాంక, రాజు కుమార్, తహసీల్దార్ నారాయణ రెడ్డి, సర్పంచ్ కే మంజుల, ఎంపీఓ శ్రీధర్, టీబీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు ఆదర్శ కేంద్రాలుగా మారాలి

**కలెక్టర్ అంకిత్ - అన్నపురెడ్డిపల్లి పర్యటనలో పీహెచ్‌సీ, కేజీబీవీపై తనిఖీలు లోపాలపై ఆగ్రహం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు ,మార్చి 24(మీడియా టుడే);** ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ఆదర్శ కేంద్రాలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. మంగళవారం అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించిన ఆయన ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.మొదట ఎర్రగుంట పీహెచ్‌సీని పరిశీలించిన కలెక్టర్ మందుల నిల్వ, ల్యాబ్, ఇన్‌పేషెంట్ విభాగం, రిజిస్టర్‌లు పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. కుక్క కాటు టీకా కోసం వచ్చిన బాలుడితో మాట్లాడి టీకాల లభ్యతను తెలుసుకున్నారు. అత్యవసర రిఫరల్ వ్యవస్థ, అంబులెన్స్ సేవలపై వివరాలు కోరారు.మెడికల్ అధికారి గైర్హాజరు విషయంపై వివరణ కోరుతూ, సిబ్బంది యూనిఫాం నిబంధనలు పాటించకపోవడాన్ని గమనించి తక్షణమే సరిదిద్దాలని ఆదేశించారు. డిప్యూటేషన్ సిబ్బంది అధికంగా ఉండడంపై నివేదిక సమర్పించాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు.

**కేజీబీవీలో విద్య, భోజనంపై పరిశీలన**

**ఆహారంలో ఉప్పు అధికంగా ఉండడంపై కలెక్టర్ అసంతృప్తి..**

అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్



తరగతులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై సూచనలు చేస్తూ గణితంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ఉపాధ్యాయులు పునరావృత బోధనపై దృష్టి సారించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి మెనూ ప్రకారం వంటలు చేయాలని, ఆహార నాణ్యతను కాపాడాలని స్పష్టం చేశారు. ఉప్పు అధికంగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ..పోషకాహారం అందించడంలో నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు.

# తెలంగాణవడ్డెరసంగం కార్పొరేషన్ ఏర్పాటు కోసం అసెంబ్లీ ముట్టడి,అరెస్ట్





**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 24 తెలంగాణ** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర సంగం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ,తెలంగాణరాష్ట్రప్రభుత్వంచేయనందున,తెలంగాణ వడ్డెర సంఘం కోసం నిధులు 1000 కోట్లు మంజూరు చేయాలి,వడ్డెరను బీసీ జాబితా నుండి ఎస్టీ జాబితాలో చేర్చాలి,కర్ణాటక మాదిరిగా తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూతెలంగాణ వడ్డెరసంఘం,చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి చేయడం జరిగింది.ఈ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులను పోలీసులుఅరెస్టు చేసి బేగంబజార్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. 104 మంది తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలకు తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం తరపున మెమొరండం ఇవ్వడం జరిగింది అయినా కూడా ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రస్తావించకపోవడంతో తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు దేవరాజు,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పద్మ,రాష్ట్ర కార్యదర్శి దేరంగుల విజయ,రాష్ట్ర మహిళా కార్యదర్శి దండుగుల మల్లీశ్వ రీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు తిరుపతయ,రాష్ట్ర కోశాధికారి గుర్రం శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహిళలు పద్మ ,వివిధ జిల్లాల నుంచి వచ్చిన వడ్డెర సంఘం నాయకులు ,కొమరమ్మ, సుధాకర్, రామాంజనేయులు ,రాజ్యలక్ష్మి, వెంకన్న, డి రాజు ,శ్రీనివాస్, అంకారావు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం హర్షనీయం

**- టీ.పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి భోజరాజు ప్రశాంత్**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 24** – తెలంగాణలోని న్యాయవాదుల చిరకాల వాంఛ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లుకు రాష్ట్ర క్యాబినెట్ సోమవారం ఆమోదం తెలపడం హర్షణీయమనీ టీ.పీసీసీ లీగల్ సేల్ రాష్ట్ర అధికార ప్రతినిధి భోజరాజు ప్రశాంత్ అన్నారు .కల్వకుర్తిలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, హత్యలను కట్టడి చేయడంతో పాటు వారికి రక్షణ భద్రత కల్పించేందుకు ఈ బిల్లును రూపొందించారని అన్నారు.అదేవిధంగా గతంలో జరిగిన అడ్వకేట్ల హత్యల,దాడుల నేపథ్యంలో న్యాయవాదులకు తగిన భద్రత కల్పించాలని సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో చారిత్రకమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు,ఈ బిల్లును ఆమోదింప చేయాలని లక్ష్యంతో టీ.పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి పలుమార్లు వినతులు ఇవ్వడం జరిగిందన్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా న్యాయవాదులు, అలంపూర్ బార్ అసోసియేషన్ నుండి సెక్రటేరియట్ కార్యాలయం వరకు చేసిన న్యాయవాదుల పాదయాత్ర ,అదేవిధంగా న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలను పరిగణలోకి తీసుకొని తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయ మన్నారు. న్యాయవాదుల భద్రత గౌరవాన్ని కాపాడే దిశగా ఈ చట్టం మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ బిల్లుకు ఆమోదం తెలపడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,క్యాబినెట్ మంత్రులకు టి.పిసిసి లీగల్ సేల్ రాష్ట్ర కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సి, ఎస్టీ పిసిఆర్, అట్రాసిటీ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-పౌర హక్కులపై అవగాహన కార్యక్రమాలు ప్రతి నెల నిర్వహణ**

**కలెక్టరేట్ లో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**

జిల్లాలో ఎస్సి, ఎస్టీ ప్రివెన్షన్ అఫ్ అట్రాసిటీ (పిఓఏ), పౌర హక్కుల పరిరక్షణ (ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ -పిసిఆర్) యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వివిధ సమస్యలపై జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు అందించిన వివరాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అమ్మ సేవ ఫౌండేషన్ వారు అందిస్తున్న సేవలు దృష్ట్యా అందులో ఉన్న నిరాశ్రయులకు, అనాధలకు గుర్తింపు పత్రాలు ఆధార్, ఇతరత్రా లభించేలా నిబంధన మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సభ్యులు తెలిపిన సమస్యల్లో జిల్లా స్థాయిలో ఉన్న సమస్యలు ఇక్కడే త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని, పింఛన్ల జారీ, అవుట్సోర్సింగ్ ఉద్యోగం, పౌర హక్కులపై అవగాహన కార్యక్రమాలు ప్రతి నెల నిర్వహించడం, ఖమ్మం నగరం కార్పోరేషన్ 60వ డివిజన్ లో ఉన్న ఎస్సీ స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని అన్నారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ ప్రభుత్వం అందించిన విధివిధానాల మేరకు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పలు ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలలో ఎస్సీ, ఎస్టీలు లబ్ధిదారులకు ప్రాధాన్యత లభించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఈడీ ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, సభ్యులు జె. దాస్ మహారాజ్, అన్నం శ్రీనివాసరావు, ఎం. అంజయ్య, జీవి. భద్రయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# పినపాక నియోజకవర్గ అభివృద్ధికి సీఎంకు ఎమ్మెల్యే పాయం వినతి

**తాగునీరు, రహదారులు, ఆరోగ్యం, విద్యపై సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు ,మార్చి 24(మీడియా టుడే);** పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వినతి ప( సమర్పించారు. నియోజ కవర్గంలోని ఏడు మండ లాల్లో నెలకొన్న పలు ప్రాధాన్య సమస్యలను వివరి ంచి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, కాలువల వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సిమెంట్ రహదారులు, వీధి దీపాల కొరతతో పాటు పాత రహదారుల మరమ్మతులు, కొత్త రహదారుల నిర్మాణం అత్యవసరమని సూచించారు. వ్యవసాయ రంగంలో పోడు భూముల సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులకు హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఆరోగ్య రంగంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు వైద్య సిబ్బంది, పరికరాల కొరతను నివారించాలని కోరారు. విద్యా రంగంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, అదనపు తరగతి గదుల నిర్మాణం, అవసరమైన సదుపాయాల కల్పన, అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణం చేపట్టాలని కోరారు.మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి పినపాక నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-సిడిపిఓ లు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలి**

**-ఆర్.బి.ఎస్.కే. వైద్యుల ద్వారా సామ్, మ్యామ్ పిల్లలకు వైద్య పరీక్షల నిర్వహణ.**

**అంగన్వాడీల పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

అంగన్వాడీ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగన్వాడీల పని తీరుపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి కేవలం 36 శాతం మంది పిల్లలు మాత్రమే 21 రోజుల కంటే ఎక్కువగా వస్తున్నారని, అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం, మంచి పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నప్పటికీ పిల్లలు రాకపోవడానికి గల కారణాలను గమనించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తూ లోపం ఉంటే వెంటనే అవసరమైన పోషకాలు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఈ అంశాన్ని తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సిడిపిఓలు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ ప్రజలలో విశ్వాసం కల్పించి, అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రెగ్యులర్ గా వచ్చేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు, పిల్లల హాజరు చాలా కీలకమని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో రిజిస్ట్రరైన పిల్లలు కనీసం 85 శాతం కంటే ఎక్కువ హాజరు కావాలని కలెక్టర్ సి.డి.పి.ఓ., అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు .గర్భిణీ స్త్రీలు, పిల్లలు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలకు వచ్చే హాజరు శాతం ఖమ్మం అర్బన్, మధిర మండలంలో చాలా తక్కువగా ఉందని అన్నారు. నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లో సహించమని, భవిష్యత్తులో ఇంప్రూవ్ కాకపోతే చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సూపర్ వైజర్ తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను రెగ్యులర్ తనిఖీ చేస్తూ పని తీరు ఇంప్రూవ్ అయ్యేలా చూడాలని అన్నారు. ఏప్రిల్ నెలలో ఇంప్రూవ్ మెంట్ లేని పక్షంలో చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.మధిర ప్రాంతంలో గర్భిణీ మహిళలు, బాలింతలతో సమావేశం నిర్వహించి వారికి అవసరమైన వసతులు అంగన్వాడీ కేంద్రంలో అందుబాటులో ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సిడిపిఓ మండల పరిధిలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తున్నారో రిపోర్టు తయారు చేయాలని, ప్రతి నెలా కనీసం 15 రోజులు ఫీల్డ్ విజిట్స్ చేయాలని కలెక్టర్ అన్నారు. పిల్లల ఎదుగుదల రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తూ సామ్, మ్యామ్ పిల్లలను గుర్తించి వారికి అవసరమైన పోషకాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ఆర్.బీ.ఎస్.కే. వైద్యులు పంపుతున్నామని, పిల్లలకు అవసరమైన వైద్య పరీక్షలు వైద్యులు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఆర్.బి.ఎస్.కే. వైద్య బృందాలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసే ముందే సమాచారం అందిస్తే సామ్, మ్యామ్ పిల్లలను వైద్య పరీక్షలకు అందుబాటులో పెడతారని, అంగన్వాడీ కేంద్రాలలో ఆర్.బీ.ఎస్.కే. వైద్యుల బృందం కనీసం రెండు గంటల సమయం గడపాలని కలెక్టర్ సూచించారు.రాబోయే నెల రోజుల వ్యవధిలో కనీసం 500 మంది పిల్లలు సామ్, మ్యామ్ నుంచి బయట పడేయడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో పిల్లలందరికీ ఆభా, ఆధార్, అపార్ కార్డు 100 శాతం జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో మెనూ తప్పకుండా పాటించేలా చూడాలని, పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు రెగ్యులర్ గా కోడి గుడ్లు పంపిణీ చేయాలని అన్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన మేర టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ప్రదీప్ బాబు, సిడిపిఓలు, అంగన్వాడీ టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని ముందుగా గుర్తిస్తే నయం చేయవచ్చు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 24, 2026:**

క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం టి. బి. ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సుధాకర్ నాయక్ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చని తెలిపారు. 100 రోజుల పాటు క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, తెమడ పరీక్ష, ఎక్స్ రే తీసుకోవడం ద్వారా క్షయ వ్యాధిని గుర్తించవచ్చని, సరైన సమయంలో చికిత్స అందించినట్లయితే పూర్తిగా నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీల పరిధిలో పరీక్షలు, చికిత్స, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు అయినట్లయితే వ్యాధి నివారణ మరింత సులభతరం అవుతుందని తెలిపారు. క్షయ ప్రభావిత ప్రాంతాలలో 14 సంవత్సరాల పైబడిన వారందరికీ పరీక్షలు చేయడం జరుగుతుందని, మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, పోషకాహార లోపం, క్యాన్సర్ వంటి అసంక్రమణ వ్యాధులను గుర్తించడం ద్వారా క్షయ వ్యాధిని ముందుగానే గుర్తించి చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సకాలంలో పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా శరీరంలో రోగ నిరోధక శక్తి పెంపొందించుకోవచ్చని, ప్రజలు సొంత ఆలోచనతో మందులు వినియోగించకూడదని, ప్రజల సౌకర్యార్థం జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖాన, పల్లె దవాఖాన, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా ఉచితంగా సేవలు అందించడం జరుగుతుందని, వైద్యుల సలహా మేరకు మాత్రమే మందులు వినియోగించాలని తెలిపారు. క్షయ వ్యాధి నివారణలో భాగంగా ఆరోగ్య ఉపకేంద్రాల వైద్యులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. వ్యాధి పూర్తిగా నయం అయ్యేవరకు తప్పనిసరిగా వైద్యుల సూచన ప్రకారం మందులను వినియోగించాలని, వ్యాధి నయం అయిన తరువాత వైద్య పరీక్షల నివేదిక అనంతరం వైద్యుల సూచన మేరకు మాత్రమే మందుల వినియోగం ఆపాలని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు కీలు ఫౌండేషన్ ద్వారా డా. రాజ్ కిరణ్ సంస్థ ద్వారా న్యూట్రిషన్ కిట్లను అందించడం జరిగిందని, ఈ కిట్లు వినియోగించడం ద్వారా వ్యాధిని ఎదుర్కొనవచ్చని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నిశ్చయ భూషణ్ యోజన క్రింద ప్రతి నెల 1 వేయి రూపాయలు పోషణ మధ్యము చికిత్స కాలం వరకు అందించడం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులు దగ్గిన, తుమ్మిన క్షయ క్రిములు బయటకు వస్తాయని, మాస్క్ ధరించినట్లయితే నియంత్రించవచ్చని, సాధ్యమైనంత వరకు గాలి, వెలుతురు ఉన్న ప్రాంతాలలో ఉండాలని తెలిపారు. జిల్లాలో 759 మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సలు అందించడం జరుగుతుందని, పోషకాహారం కోసం డి బి టి ద్వారా 150 మంది రోగులకు 6 వేల రూపాయల చొప్పున పోషకాహారం కోసం అందించడం జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో ప్రజలలో వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను తొందరగా గుర్తించడం, సమయానికి మందులు అందించడం జరుగుతుందని, జిల్లాలోని రోగులకు పోషకాహారం అందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, క్షయ వ్యాధి రహిత జిల్లాగా మంచిర్యాలను తీర్చిదిద్దుదామని తెలిపారు. అనంతరం ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఆరోగ్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం పొన్నారం గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ తో కలిసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులకు సరైన అవగాహన కల్పించి నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా వివరించాలని, పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించాలని తెలిపారు. గ్రామంలో నర్సరీని సందర్శించి వేసవి అయినందున సకాలంలో నీటిని అందించి మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, వైద్యాధికారులు డా. అరుణ శ్రీ, డా. రమేష్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సి పి ఓ లు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో కళ్యాణ వేడుకలకు ఏర్పాట్లు ప్రారంభం

**ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, ఆలయ ధర్మకర్తలు**



**కోదాడ, మార్చి 24 (మీడియా టుడే)-:**

కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో వెలసిన శ్రీ కోదండరామ స్వామి దేవాలయ కళ్యాణ మండపం ప్రాంగణంలో శ్రీరామనవమి వేడుకల సందడి మొదలైంది. వచ్చే శుక్రవారం మార్చి 27 ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లీశ్వరి, కమిషనర్ రమాదేవి,మున్సిపల్ కౌన్సిలర్లు, ఆలయ ధర్మకర్తలు నాగుబండి రంగా, రంగనాథ్ లు మంగళవారం పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ కళ్యాణ మండప ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా మండప ప్రాంగణంలో జీవనోపాధి కొరకు చిరు వ్యాపారాలు నడుపుకుంటున్న వారు కూడా స్వామి వారి కల్యాణ మహోత్సవనికి సహకరించి భాగస్వామ్యులం అవుతామని ఉత్సాహంగా ముందుకు వచ్చారు..

## బద్దెనపెల్లిలో భూగర్భ జలాల సంరక్షణ, పెంపుదలపై అవగాహన సదస్సు



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ . మీడియా టుడే: మార్చి 24**

తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని రైతు వేదికలో భూగర్భ జలాల సంరక్షణ, పెంపుదల మరియు సమర్థ నిర్వహణపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బస్టాండ్ నుండి రైతు వేదిక వరకు ర్యాలీ చేపట్టారు అనంతరం భూగర్భ జల అధికారి జీ. నాగరాజు ఆధ్వర్యంలో నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో భూగర్భ జలాల ప్రాధాన్యత, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భూగర్భ జల అధికారి జి. నాగరాజు, అసిస్టెంట్ హైడ్రోజియోలాజిస్ట్ ఇ. రవీందర్, అసిస్టెంట్ హైడ్రాల జిస్ట్ ఎం. ప్రవీణ్ కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**మందమర్రి / మీడియా టుడే మార్చ్ 24 2026:**

కార్మిక మైనింగ్ శాఖ మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి , పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆదేశాను సారం మందమర్రి పట్టణంలోని 24 వార్డులకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, సీనియర్ నాయకులు సోతుకు సుదర్శన్, ఆకారం రమేష్, నేరువట్లశ్రీనివాస్, ఎండి జమీల్, మంద తిరుమల్ ఎర్ర రాజు, సట్ల సంతోష్ రాకం సంతోష్, మాయ తిరుపతి సుకూర్ జావిద్ ఖాన్ గజ్జెలి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## టీబిఫ్రీ విలేజ్‌గా కొత్తగూడెం

**పంచాయతీ సెక్రెటరీ గుగులోత్ గోపి**

**సర్పంచ్ నకిరేకంటి సుధ**



**( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 24 )**

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి టిబి లేని గ్రామంగా జిల్లాలో కొత్తగూడెం గ్రామం రావడం గ్రామ ప్రజలు ఆనంద వ్యక్తం చేశారు డాక్టర్ రమేష్ సారథ్యంలో ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ ఆరోగ్య కార్యకర్తల ద్వారా ఇల్లు ఇల్లు తిరిగి నివేదికలు అందించడం గ్రామ సర్పంచ్ మరియు సెక్రటరీ పర్యవేక్షణలో మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా మా గ్రామానికి కలెక్టర్ మరియు డిఎంహెచ్ఓ చేతుల మీదుగా చేతుల మీదుగా ప్రశంసా పత్రం తీసుకోవటం గౌరవప్రదంగా ఉందని సర్పంచ్ నకిరేకంటి సుధా సెక్రటరీ గోపి అన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లకు అధికారులు సన్నద్ధం కావాలి

**-కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 24 :** యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లకు అధికారులు సన్నద్ధం కావాలని, కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.ఈ ఏడాది యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రణాళికపై జిల్లా ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ. ఈ ఏడాది యాసంగి సీజన్ లో 2 లక్షల 73 వేల 550 ఎకరాల్లో వరి ధాన్యం సాగైందని తెలిపారు. 6 లక్షల 46వేల 320 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేస్తున్నామని, 3 లక్షల 67 వేలా 776 మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు.జిల్లాలో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, డిసిఎంఎస్, హాకా ద్వారా 322 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పౌరసరఫరాలు, కో-ఆపరేటివ్, డి ఆర్ డి ఓ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు ఇందుకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తార్పాలిన్, తేమయంత్రాలు, బరువుతూచే యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, డ్రైయర్లు, కాలిపర్స్ వంటి సదుపాయాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అన్నారు. పూర్తిగా పక్వానికి వచ్చిన ధాన్యం మాత్రమే కోసేలా రైతులకు, హార్వెస్టర్ల యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు ధాన్యం, రవాణా తదితర ఏర్పాట్లు నిబంధనల ప్రకారం జరగాలని ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరస రఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, డి.ఆర్.డి.ఓ శ్రీధర్, డి.సి.ఓ రామానుజాచార్య, డిఎమ్ఓ షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ రహిత జిల్లా సాధన లక్ష్యంగా చర్యలు

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-94 గ్రామాలలో వంద రోజుల పాటు ప్రత్యేక టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం**

**-ప్రపంచ టీబి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** టీబీ రహిత జిల్లాగా ఖమ్మంను తయారు చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా స్థానిక బాలాజీ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 100 రోజుల వ్యవధిలో హై రిస్క్ ఉన్న 94 గ్రామాలలో టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం చేపట్టి అనుమానితులను గుర్తించి అవసరమైన వైద్య పరీక్షల ద్వారా టీబీ వ్యాధి నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. టీవీ వ్యాధి నిర్ధారణ జరిగిన ప్రతి ఒక్కరికి వెంటనే చికిత్స ప్రారంభిస్తామని తెలిపారు. టీబీ ని గుర్తించి, చికిత్స అందించాలని అన్నారు. జాతీయ టీబీ కార్యక్రమం క్రింద గతంలో అనేక స్క్రీనింగ్ కార్యక్రమాలను జిల్లాలో అమలు చేశామని అన్నారు.ప్రస్తుతం జరిగే స్క్రీనింగ్ మరింత మెరుగ్గా జరగాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఈ స్క్రీనింగ్ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ, కార్పోరేషన్, పంచాయతీ పాలక వర్గాలు భాగస్వామ్యం కావాలని అన్నారు. పోలియో తరహాలో టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం విస్తృతంగా జరగాలని అన్నారు. 94 గ్రామాలలో 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి టీబీ స్క్రీనింగ్ నిర్వహించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చే టీబీ కేసులను ఏఐ ద్వారా విశ్లేషించి 94 హైరిస్క్ గ్రామాలను ఎంపిక చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ గ్రామాలలో స్క్రీనింగ్ విజయవంతం చేయడం ద్వారా టీబీని నిరోధించవచ్చని అన్నారు.టీబీ రహిత ఖమ్మం జిల్లా సాధన లక్ష్యంగా మనమంతా కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం ఇంటింటికీ చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ స్క్రీనింగ్ పర్యవేక్షణకు నోడల్ అధికారిని నియమించాలని సూచించారు. టీబీ వ్యాధిపట్ల ఎటువంటి భయాందోళనలు ఉండాల్సిన అవసరం లేదని, దీనిని మనం నివారించవచ్చని, వ్యాధి వ్యాప్తి చెందినప్పటికి సరైన చికిత్సతో నయం చేసుకోవచ్చని అన్నారు.టీబీ వ్యాధి వ్యాప్తి చెందితే వెంటనే చికిత్స అందించాలని, బయటకు చెప్పకుండా ఆలస్యం చేస్తే పరిస్థితి ఆందోళనకర పరిస్థితికి చేరుకుంటుందని అన్నారు. పోలియో తరహాలో టీబీ ని దేశం నుంచి తరిమికొట్టాలని అన్నారు. టీబి నిరోధకంలో ఖమ్మం జిల్లాను ప్రథమ స్థాయిలో ఉంచిన వైద్యారోగ్య శాఖ సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ**

టీబీ వ్యాధికి ప్రస్తుతం భయపడాల్సిన అవసరం లేదని, టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. టిబి చికిత్సకు సంబంధించిన మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, వైద్యుల సూచనల మేరకు మందుల కోర్సు పూర్తి స్థాయిలో తప్పనిసరిగా వాడాలని అన్నారు. టీబీ రహితంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారని, దీని సాధన కోసం అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, వైద్యులు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో డ్రగ్స్ అసోసియేషన్ వారు అందించిన నిక్షయ మిత్ర న్యూట్రీషన్ కిట్లను రోగులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వేణుమాధవ్, జిల్లా టిబి నియంత్రణ అధికారి డా. సుబ్బారావు, వైద్యాధికారులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 24, 2026:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో, కిష్టంపేట గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా కొనసాగుతున్న పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామంలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 10 రోజులకు ఒకసారి శుభ్రపరచాలని, మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలు తీరును పరిశీలించి లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని, ఇసుక కొరత లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి వేసవిలో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, సకాలంలో నీటిని అందించి మొక్కలను పరిరక్షించాలని తెలిపారు. వీధి దీపాలు పగలు వెలుగకుండా అధికారులు పర్యవేక్షించాలని, విద్యుత్తును దుర్వినియోగం చేయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జ్యోత్స్న, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బస్సుల నిర్వహణను ఆర్టీసీలకే అప్పగించాలి

**ఆర్టీసీ సంస్థను బలోపేతం చేయాలి -కార్మికుల సమస్యలు పరిష్కరించి,వేతన సవరణ అమలు చేయాలి**

**పెండింగ్ వేతనాలు చెల్లించి,ఆర్టీసీ యూనియన్ పై ఆంక్షలు ఎత్తివేయాలి**

**ధర్నాలో సి ఐ టి యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణు డిమాండ్**




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విద్యుత్ బస్సుల విధానంతో తెలంగాణ ఆర్టీసీ సంస్థ రక్షణ,కార్మికుల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడిందని,కార్పోరేట్ సంస్థలు ఆర్టీసీలో విద్యుత్ బస్సుల నిర్వహణ ను చేయడం సహేతుకం కాదని వెంటనే విద్యుత్ బస్సుల నిర్వహణ ను ఆర్టీసీ కి అప్పగించాలని సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు.మంగళవారం మధ్యాహ్నం సిఐటియు రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు ఆర్టీసీ ఖమ్మం బస్ డిపో వద్ద ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో తుమ్మ విష్ణు ప్రసంగిస్తూ,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటారు వాహనాల చట్టం-2019 విద్యుత్ బస్సుల విధానంతో ఆర్టీసీల రక్షణ కార్మికుల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడిందన్నారు.మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకంతో ఆర్టీసీలో బస్సుల సంఖ్య పెరుగుతుందని తద్వారా సంస్థ విస్తరించి ఉద్యోగ నియామకాలు జరుగుతాయని ఆశించామన్నారు.అందుకు భిన్నంగా కార్పోరేట్ సంస్థలకు విద్యుత్ బస్సుల నిర్వహణ అప్పజెప్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమర్థవంతంగా ప్రయాణికులకు ప్రయాణ సేవలు అందిస్తున్న ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేసి కార్పొరేట్ సంస్థలకు విద్యుత్ బస్సుల నిర్వహణ అప్పగించడమేంటని ఆయన ప్రశ్నించారు.వెంటనే విద్యుత్ బస్సుల విధానంలో అవసరమైన మార్పులు చేసి విద్యుత్ బస్సుల కొనుగోలు ,నిర్వహణ, ఆపరేషన్ అన్నీ ఆర్టీసీ సంస్థ నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ బస్సుల కొనుగోలు నిమిత్తం ప్రభుత్వాలు ఆర్టీసీలకు నిధులు సమకూర్చాలన్నారు .బస్సుల నిర్వహణ ఖర్చు,ఆదాయం కు మధ్య ఉండే వయబులిటీ గ్యాప్ ఫండ్ ను ప్రభుత్వం ఆర్టీసీకి సమకూర్చాలన్నారు.ఆర్టీసీ కార్మికులకు 2021 మరియు 2025 వేతన సవరణలను వెంటనే అమలు చేయాలని,2017 వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని,ఉద్యోగ భద్రత ,భరోసా కల్పించాలని,ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఆర్టీసీ లో యూనియన్ల పై ఉన్న ఆంక్షలను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్ల విధానంలో మార్పుచేయాలని,జిసిసి పద్ధతిని రద్దు చేయాలని,ప్రైవేటు సంస్థలకు ఇస్తున్న అన్ని సబ్సిడీలను ఆర్టీసిలకు ఇవ్వాలని,ఆర్టీసి లే నేరుగా విద్యుత్ బస్ లు సమకూర్చుకొనేందుకు అవకాశం ఇవ్వాలని,అందుకోసం ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించాలని ,ఆర్టీసి బస్ ల ఆపరేషన్ ఖర్చుకు,ఆదాయానికి మధ్య వ్యత్యాసాన్ని (వయబిలిటీ గ్యాప్ ఫండ్)ను ఆర్టీసికి ఇవ్వాలని,విద్యుత్ బస్ బాడీ ఫ్యాబ్రికేషన్ ఆర్టీసి వర్క్ షాప్ లలో చేయించాలని,అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని,ప్రజల అవసరాల మేరకు ఆర్టీసీ బస్ ల సంఖ్యను పెంచాలని,పిఎమ్ఇ డ్రైవ్ పథకంలో ఇస్తున్న సబ్సిడీని ఆర్టీసి చేసే 'రెట్రో ఫిట్మెంటు' బస్ లకు కూడా వర్తింప చేయాలని,ఆర్టీసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని.ఆర్టీసీ పరిరక్షణ,కార్మిక సమస్యల పరిష్కారం,సంస్థ బలోపేతం కోసం ప్రభుత్వం ,యాజమాన్యం సరైన ఆలోచన చేయకపోతే ప్రజలను సమీకరించి మరిన్ని ఆందోళన నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్,ప్రైవేట్ ట్రాన్స్ ఫోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై. విక్రమ్,జిల్లా ఉపేందర్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల సుధాకర్,తోకల బాబు సిఐటియు ఆఫీస్ బేరర్స్ పిన్నింటి రమ్య,పెరుమాళ్లపల్లి మోహన్ రావు,భూక్యా శ్రీనివాసరావు,మరిగంటి తిరుమలాచారి,ఎస్.నవీన్ రెడ్డి,దొంగల తిరుపతిరావు,వజినేపల్లి శ్రీనివాసరావు జిల్లా నాయకులు శ్రీను,మల్లికార్జున్,పుట్టా రవి, నరేష్ అమరావతి, అజిత, బేగం,గాలివెంకటాద్రి,ఇంటూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్

**-కాంగ్రెస్ లో చేరిన కొత్తపల్లి సర్పంచ్ శోభారాణి**

**-కండువా కప్పిన కవ్వంపల్లి**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 24 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగలింది. ఇటీవలనే బీఆర్ఎస్ కు చెందిన పర్లపల్లి గ్రామ సర్పంచ్ సూరం స్వప్న తన భర్త మహేందర్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితోపాటు పర్లపల్లి గ్రామానికి చెందిన మరో ముగ్గురు వార్డు సభ్యులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. తాజాగా కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గోదారి శోభారాణి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం హైదరాబాద్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తన కార్యాలయంలో శోభారాణికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తుండటం, నిధుల మంజూరులో ఎలాంటి వివక్షత చూపించకపోవడం వంటి చర్యలు సత్ఫలితాలిస్తున్నాయని, బీఆర్ఎస్ సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండటం ఇందుకు



నిదర్శనమని పేర్కొన్నారు.కొత్తపల్లి గ్రామ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానన్నారు. మూడున్నర కోట్ల రూపాయల నిధులతో డ్రైనేజీ, మంచినీటి పథకం పనులను వచ్చే ఏప్రిల్ మాసంలో చేపట్టనున్నట్టు ఎమ్మెల్యే వెల్లడించారు.పార్టీ కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యం పెంచాలని, అలాగే ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సర్పంచ్ శోభారాణిని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొత్తపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు గోదారి తిరుపతి, కవ్వంపల్లి యువ సేన జిల్లా అధ్యక్షుడు నోముల అనిల్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం జిల్లా నాయకుడు పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# షహీదీ దివస్ (అమరవీరుల దినోత్సవం)




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**

ఖమ్మం జిల్లా, కేంద్ర ప్రభుత్వం మేరా యువభారత్ ఖమ్మం కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ ఆదేశాల మేరకు అకౌంట్స్ మరియు ప్రోగ్రాం అధికారి కమరతపు భాను చందర్ సహకారంతో యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం రఘునాధపాలెం మండలము బీసీ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. 1931లో భగత్ సింగ్ రాజ్ గురు మరియు సుకుదేవ్ లకు మరణశిక్ష అమలు చేసిన జ్ఞాపకార్థముగా భారత దేశంలో మార్చి 23న షహిద్ దివాస్ అనగా అమరవీరుల దినోత్సవం పాటిస్తారు. కావున ఈరోజు ఖమ్మం జిల్లా బీసీ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ఆవరణంలో షహిద్ దివస్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం మరియు మేరా యువ భారత్ ఆధ్వర్యంలో "నా భారత్ నా బాధ్యత" అనే నినాదం కింద శ్రమదానం మరియు పాదయాత్రలు కార్యక్రమాలు జరగాయని మరియు సేవా కార్యక్రమాల ద్వారా అమరవీరులను గౌరవించుకొని యువతను ప్రోత్సహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మరియు భాను చందర్ యువతీ యువకులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ ప్రెసిడెంట్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్, కళాశాల ప్రొఫెసర్ స్వాతి, సునీత, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘనంగా నిర్వహించడానికి సహకరించినందుకు గాను కళాశాల యాజమాన్యానికి మై భారత్ కృతజ్ఞతలు తెలిపింది.

## కొత్తగూడెం - తిరుపతి, షిరిడికి ప్రత్యేక రైళ్ల కోసం వ్యాపారస్థుల వినతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు ,మార్చి 24(మీడియా టుడే);**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి తిరుపతి–షిరిడికి ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేయాలని స్థానిక వ్యాపారస్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కొత్తగూడెం రైల్వే స్టేషన్ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.జిల్లా నలుమూలల నుంచి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుపతి, అలాగే షిరిడి సాయి బాబా దర్శనార్థం వెళ్లుతున్నారని తెలిపారు. అయితే నేరుగా రైలు సౌకర్యం లేకపోవడంతో ఖమ్మం లేదా విజయవాడ వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.కొత్తగూడెం నుంచి ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తే భక్తులకు సౌకర్యం కలగడంతో పాటు రైల్వే శాఖకు కూడా ఆదాయం పెరుగుతుందని సూచించారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన కేటీపీఎస్, నవభారత్ సంస్థలు, అలాగే భద్రాచలం వంటి పుణ్యక్షేత్రం ఉన్న ఈ జిల్లాకు ప్రత్యేక రైలు సేవలు అత్యవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మనారాయణ, దుర్గ ప్రసాద్, రాహుల్, లక్ష్మణ్, తిరుపతయ్య, పవన్, రాజేష్, శంకర్, కృష్ణమూర్తి, చిన్నస్వామి, కాశి, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

**డ్రగ్స్ పై సమిష్టి పోరాటం అవసరం**

**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : మాదకద్రవ్యాలు వ్యక్తికి మాత్రమే కాదు కుటుంబం, సమాజాన్ని కూడా నాశనం చేసే ప్రమాదకర శక్తి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హెచ్చరించారు. నగరంలోని సెయింట్ మేరీస్ హై స్కూల్‌లో పోలీసు, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఈగల్ ఫోర్స్ ఎస్పీ గిరిధర్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, మేయర్ నీరజ పాల్గొన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, డ్రగ్స్ విక్రయం, రవాణా, వినియోగంపై సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని సూచించారు. 1908 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. అవగాహన కార్యక్రమాలు పెంచాలి.పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు గమనించాలని తెలిపారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల వైపు దృష్టి మళ్లించాలని అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ సమస్యను సమిష్టిగా ఎదుర్కోవాలని అన్నారు. డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా బాధితులకు కౌన్సెలింగ్ అందిస్తున్నామని తెలిపారు. రిహాబిలిటేషన్ కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ విజేత, సిఇవో ప్రవీణ్ కుమార్, ఆటో యూనియన్ నాయకులు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి నుండి హైదరాబాద్ రహదారిని ఆరు లైన్లుగా మార్చండి

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 24**
హైదరాబాద్–శ్రీశైలం ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ అధికమై ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయని, తుక్కుగూడ నుంచి కల్వకుర్తి వరకు ఆరు లైన్ల రహదారిగా నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ,,హైదరాబాద్ శ్రీశైలం–తిరుపతి–రహదారి నిర్మాణం కొనసాగుతున్నందున వాహనాల రద్దీ అధికమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## బీసీ బాలికల పాఠశాలకు రూ.29 కోట్ల నిధుల కోసం ఎమ్మెల్యే పాయం వినతి

**శాశ్వత భవనం, సమగ్ర క్యాంపస్ నిర్మాణానికి ప్రతిపాదన.**

**వినతిపై మంత్రి పొన్నం సానుకూల స్పందన.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు ,మార్చి 24(మీడియా టుడే);**
పినపాక నియోజకవర్గంలోని మణుగూరులో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల వసతి పాఠశాలకు శాశ్వత భవన నిర్మాణం కోసం రూ.29 కోట్ల నిధులు వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ప్రస్తుతం ఈ పాఠశాల ప్రైవేట్ భవనంలో కొనసాగుతుండగా స్థలం, మౌలిక వసతుల కొరత కారణంగా విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే వివరించారు. రామానుజపురం గ్రామంలో 5 ఎకరాల భూమిని గుర్తించి, పాఠశాల, జూనియర్ కాలేజీ, హాస్టల్‌తో కూడిన సమగ్ర క్యాంపస్ నిర్మాణానికి ప్రతిపాదనను సమర్పించారు. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.29 కోట్లుగా పేర్కొన్నారు.ప్రస్తుతం పాఠశాలలో 291 మంది, జూనియర్ కాలేజీలో 120 మంది విద్యార్థినులు చదువుకుంటుండగా, మొత్తం 411 మంది విద్యార్థినులతో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది కలిపి సుమారు 451 మందికి సరిపడ సదుపాయాలు అవసరమని తెలిపారు. విద్యార్థినుల భవిష్యత్తు దృష్ట్యా ఈ ప్రాజెక్ట్‌ను అత్యవసరంగా పరిగణించాలని కోరారు.ఈ వినతిపై మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సానుకూలంగా స్పందించి, బీసీ బాలికల విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ,బీసీ విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారని ఎమ్మెల్యే పాయం తెలిపారు.

## జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి - కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఐడీఓసీలో మహనీయుల జయంతి వేడుకల సన్నాహక సమావేశం**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 24**
మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వచ్చేనెల (ఏప్రిల్) 5 వ తేదీన బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించ నుండగా, ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, బీఆర్ అంబేద్కర్ భారత దేశ నిర్మాణంలో అందించిన విశేష సేవలను స్మరించుకునేందుకు ఏటా వారి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు మహనీయులు అందరి వారని పేర్కొన్నారు. ఆయా మహనీయుల జయంతి సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఉన్న వారి విగ్రహాల వద్ద పారిశుధ్య పనులు ప్రతి రోజూ చేయించాలని సూచించారు. వేడుకలకు ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జయంతి వేడుకలకు ఘనమైన ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని సూచించారు. సెస్ అధికారులు విద్యుత్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని, జిల్లా వైద్యాధికారి వైద్యులు, సిబ్బందితో శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్ని రెసిడెన్షియల్, హాస్టల్ లలో గీజర్ సదుపాయం కల్పించామని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, సౌకర్యాల పరిశీలనకు అన్ని రెసిడెన్షియల్, హాస్టల్స్, స్కూళ్లకు మండల, జిల్లా స్థాయి అధికారులను నియమించామని పేర్కొన్నారు. అనంతరం వివిధ సంఘాల ప్రతినిధులు పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, జిల్లా వైద్యాధికారి రజిత, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత**

**సిడిపిఓ లు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలి**

**ఆర్.బి.ఎస్.కే. వైద్యుల ద్వారా సామ్, మ్యామ్ పిల్లలకు వైద్య పరీక్షల నిర్వహణ**

**అంగన్వాడీల పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష**





**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : అంగన్వాడీ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగన్వాడీల పని తీరుపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రానికి కేవలం 36 శాతం మంది పిల్లలు మాత్రమే 21 రోజుల కంటే ఎక్కువగా వస్తున్నారని, అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం, మంచి పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నప్పటికీ పిల్లలు రాకపోవడానికి గల కారణాలను గమనించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తూ లోపం ఉంటే వెంటనే అవసరమైన పోషకాలు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఈ అంశాన్ని తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సిడిపిఓలు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ ప్రజలలో విశ్వాసం కల్పించి, అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రెగ్యులర్ గా వచ్చేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు, పిల్లల హాజరు చాలా కీలకమని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో రిజిస్టరైన పిల్లలు కనీసం 85 శాతం కంటే ఎక్కువ హాజరు కావాలని కలెక్టర్ సి.డి.పి.ఓ., అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు.గర్భిణీ స్త్రీలు, పిల్లలు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలకు వచ్చే హాజరు శాతం ఖమ్మం అర్బన్, మధిర మండలంలో చాలా తక్కువగా ఉందని అన్నారు. నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లో సహించమని, భవిష్యత్తులో ఇంప్రూవ్ కాకపోతే చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సూపర్ వైజర్ తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను రెగ్యులర్ తనిఖీ చేస్తూ పని తీరు ఇంప్రూవ్ అయ్యేలా చూడాలని అన్నారు. ఏప్రిల్ నెలలో ఇంప్రూవ్ మెంట్ లేని పక్షంలో చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. మధిర ప్రాంతంలో గర్భిణీ మహిళలు, బాలింతలతో సమావేశం నిర్వహించి వారికి అవసరమైన వసతులు అంగన్వాడీ కేంద్రంలో అందుబాటులో ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సిడిపిఓ మండల పరిధిలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తున్నారో రిపోర్టు తయారు చేయాలని, ప్రతి నెలా కనీసం 15 రోజులు ఫీల్డ్ విజిట్స్ చేయాలని కలెక్టర్ అన్నారు. పిల్లల ఎదుగుదల రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తూ సామ్, మ్యామ్ పిల్లలను గుర్తించి వారికి అవసరమైన పోషకాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ఆర్.బీ.ఎస్.కే. వైద్యులు పంపుతున్నామని, పిల్లలకు అవసరమైన వైద్య పరీక్షలు వైద్యులు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఆర్.బి.ఎస్.కే. వైద్య బృందాలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసే ముందే సమాచారం అందిస్తే సామ్, మ్యామ్ పిల్లలను వైద్య పరీక్షలకు అందుబాటులో పెడతారని, అంగన్వాడీ కేంద్రాలలో ఆర్.బీ.ఎస్.కే. వైద్యుల బృందం కనీసం రెండు గంటల సమయం గడపాలని కలెక్టర్ సూచించారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో కనీసం 500 మంది పిల్లలు సామ్, మ్యామ్ నుంచి బయట పడేయడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో పిల్లలందరికీ ఆభా, ఆధార్, అపార్ కార్డు 100 శాతం జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో మెనూ తప్పకుండా పాటించేలా చూడాలని, పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు రెగ్యులర్ గా కోడి గుడ్లు పంపిణీ చేయాలని అన్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన మేర టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపార

. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ప్రదీప్ బాబు, సిడిపిఓలు, అంగన్వాడీ టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో జరిగిన గౌడ మహాసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**గౌడ మహాసభకు హాజరైన సభ్యులు**

**శంషాబాద్‌లో ఘనంగా గౌడ మహాసభ -పెద్ద ఎత్తున హాజరైన సభ్యులు**




**శంషాబాద్ మార్చ్ 24**

గౌడ కులస్తులందరూ ఐక్యంగా ఉండి అభివృద్ధిలో ముందుండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ సూచించారు శంషాబాద్ మండలం గౌడ మహాసభ తోడిపల్లిలోని ఎమ్మెస్ గార్డెన్ లో మంగళవారం నాడు ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి గౌడ కులస్తులకు రావలసిన వివిధ పథకాలను వచ్చేలాగా తాను కృషి చేస్తానన్నారు గౌడ సంఘాల వారందరూ తమ తమ గ్రామాల్లో ఈత చెట్ల పెంపకం చేపట్టి తమ కులవృత్తి అయిన కల్లు నీరా అమ్ముకు నే ఏర్పాటు చేసుకోవాలన్నారు కుల దూరంగా వచ్చే కల్లు అమ్మకంతో పాటు తమ తమ పిల్లలకు మంచి విద్య నేర్పించి వివిధ రంగాల్లో వారు రాణించేలా చేయాలని సూచించారు శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచులుగా బార్డర్ సభ్యులుగా గెలుపొందిన వారిని గౌడ మహాసభ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండలంలోని 25 గ్రామపంచాయతీలకు చెందిన గౌడ సంఘ సభ్యులతో పాటు శంషాబాద్ జోన్ లోని పేద ప్రాంతాలకు చెందిన గౌడ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి

## తంబూరి దయాకర్ రెడ్డి

**నేలకొండపల్లి మార్చి 24**
**మీడియా టుడే**



క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, శారీరక దారుఢ్యాన్ని, మానసిక వికాసాన్ని కలిగిస్తాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిఏత ంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో ఖమ్మం, భద్రాది కొత్తగూడెం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా నాలుగు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కబడ్డీ క్రీడలలో పాల్గొనడం ద్వారా క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందు తాయన్నారు. ఆరోగ్యకర సమాజం కోసం ప్రతి ఒక్కరు క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. నేడు సమాజంలో యువత జీవితంలో అత్యంత ప్రమాదకరంగా మారిన డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల నుండి బయటప దేందుకు క్రీడల పట్ల ఆసక్తినిపెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, వినోద్, మన్నె నరేష్, ఉప సర్పంచ్ మద్దినేని మహేష్, కాసాని సందీప్, రాయపూడి రోహిత్, దోసపాటి చంద్రశేఖర్, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు : ఎస్పీ రోహిత్ రాజు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు ,మార్చి 24(మీడియా టుడే);**



ఈ నెల 27,28 తారీఖులలో భద్రాచలంలో జరగనున్న శ్రీరామనవమి ,పట్టాభిషేక మహోత్సవానికి ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఇందులో భాగంగానే పార్కింగ్ స్థలాలు,కళ్యాణ మంటపం,సెక్టార్లు మరియు లడ్డూ,తలంబ్రాల కౌంటర్ల వద్దకు భక్తులు సులభంగా కనుగొని అక్కడికి చేరుకునే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక QR కోడ్ ను మరియు ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు. https://ramanavami.4sightai.com/ ఆన్లైన్ లింకు ద్వారా రామనవమి ,పట్టాభిషేక మహోత్సవ తేదీలలో భద్రాచలంలో భక్తులు సులభంగా వారు చేరుకోవాల్సిన స్థలాలకు చేరుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా సుమారుగా 2000 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరుగుతుందని తెలిపారు.కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు వారికి సహకరించగలరని కోరారు.అదే విధంగా ఆ రెండు రోజులు పాటు భక్తులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసు వారు విధించే ఆంక్షలకు భద్రాచలం పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా స్కూల్ అసిస్టెంట్‌కు ఫిన్‌లాండ్ టీచర్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్‌లో వుడుత మహేశ్చంద్ర ఎంపిక



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**
**మీడియా టుడే : మార్చి 24**


: రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని జడ్ పి హెచ్ ఎస్ ( ZPHS ) ఇల్లంతకుంట పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (బయోలాజీ సైన్స్)గా అంకితభావంతో పనిచేస్తున్న వుడుత మహేశ్చంద్ర , ఫిన్‌లాండ్ దేశంలోని ప్రపంచ ప్రసిద్ధ టీచర్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్‌కు ఎంపికయ్యారు. జిల్లాలో పనిచేస్తున్న అన్ని స్కూల్ అసిస్టెంట్లు ఈ కార్యక్రమానికి పోటీ పడగా. అందులోనుండి వుడుత మహేశ్చంద్ర జిల్లా తరఫున స్కూల్ అసిస్టెంట్ విభాగంలో ఎంపిక కాబడ్డారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఈ ప్రోగ్రామ్‌కు మొత్తం 28 మంది టీచర్లు మాత్రమే ఎంపికకోసం పోటీ పడగా . ఈ అరుదైన, పోటీతత్వ ఎంపిక జిల్లా విద్యా వ్యవస్థకు, రాష్ట్ర విద్యా శాఖకు గొప్ప గర్వకారణంగా మారింది.ఈ అంతర్జాతీయ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్ ద్వారా వుడుత మహేశ్చంద్ర ఐదు రోజుల పాటు ఫిన్‌లాండ్ దేశంలోని అనేక విద్యా సంస్థలను సందర్శించి, ప్రముఖ యూనివర్సిటీలు, ఆధునిక పాఠశాలల్లో శిక్షణ పొందనున్నారు. ఆధునిక బోధనా సాంకేతికతలు, లీడర్‌షిప్ స్కిల్స్, కరిక్యులమ్ డెవలప్‌మెంట్, ముఖ్యంగా బయోలాజీ సైన్స్‌లో ప్రయోగాత్మక, ఇన్నోవేటివ్ అప్రోచ్‌లు, స్టూడెంట్-సెంట్రిక్ లెర్నింగ్ వంటి అంశాల్లో అధునాతన నైపుణ్యాలు సంపాదించుకుంటారు. తెలంగాణలోని 28 మందిలో రాజన్న సిరిసిల్ల జిల్లా తరఫున ఎంపిక అసాధారణ విజయం, గ్రామీణ విద్యా వ్యవస్థ శక్తిని తెలియజేస్తోంది. వుడుత మహేశ్చంద్ర ఇప్పటికే పని చేసినటువంటి ఇల్లంతకుంట మండలం కేంద్రం జడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు సంబంధించిన అనేక మంది విద్యార్థినులు, విద్యార్థులను పలు అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలలో విజయాలు సాధించచేశారు. జిల్లా స్థాయి పోటీలో విజయం సాధించి ఎంపికైన ఈ విజయం పాఠశాల, మండలం, జిల్లా విద్యా శాఖకు గొప్ప గుర్తింపు. ఫిన్‌లాండ్ సందర్శన పూర్తి చేసి తిరిగి వచ్చిన తర్వాత, ఆయన తెలంగాణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి బోధనా పద్ధతులను అమలు చేసి, ముఖ్యంగా బయోలాజీలో ఎస్ టీ ఈ ఎం ఆధారిత ప్రయోగాలను పరిచయం చేయనున్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మోహన్ రావు , సెక్టోరియల్ అధికారులు శైలజ, పద్మజ మరియు డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ పాముల దేవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం ప్రేమలత, ఉపాధ్యాయులు తదితరులు వుడుత మహేశ్చంద్ర ను అభినందిం చారు .ప్రోగ్రామ్ ప్రాముఖ్యత ఫిన్‌లాండ్ విద్యా మోడల్: స్ట్రెస్ లేని లెర్నింగ్, టీచర్ ఆటానమీ, ప్రాక్టికల్‌ఎక్స్‌పీరియన్స్.తెలంగాణ ప్రయోజనం: 28 టీచర్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కొత్త బోధనా పద్ధతులు వ్యాప్తి.గ్రామీణ ప్రభావం: ఇల్లంతకుంట మండలం పాఠశాల లాంటి గ్రామ పాఠశాలలు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించగలవు.అని అన్నారు

# డాక్టర్ల నుంచి సిబ్బందివరకు ప్రభుత్వ వైద్యానికే ప్రాధాన్యం

**ప్రభుత్వ వైద్య సేవలపై విశ్వాసం పెంపొందిస్తున్న భద్రాద్రి వైద్య సిబ్బంది**

**ప్రజలతో పాటు సిబ్బందికీ నమ్మకంగా ప్రభుత్వ ఆసుపత్రులు**

**మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నాం -డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు ,మార్చి 24(మీడియా టుడే);**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు మెరుగైన వైద్య సేవలను అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నాయి. ఈ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందే తాము సేవలందిస్తున్న అదే ఆసుపత్రుల్లో చికిత్స పొందడం విశేషంగా నిలుస్తోంది.నర్సింగ్ ఆఫీసర్లు , ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్ , ఆఫీస్ సిబ్బంది నుండి డాక్టర్ల వరకు ఇదే తరహాలో తమ ఆసుపత్రుల్లోనే వైద్య సేవలకు ప్రాధాన్యత ఇస్తున్నారు .సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు తమకు లభించే రీయింబర్స్‌మెంట్, హెల్త్ కార్డ్ వంటి సదుపాయాల కారణంగా పెద్ద ప్రైవేట్ ఆసుపత్రులు లేదా కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించే పరిస్థితి ఉండగా, భద్రాద్రి జిల్లాలో మాత్రం వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో పనిచేసే సిబ్బంది ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. తాము పనిచేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రులపైనే నమ్మకం ఉంచుతూ తమకు, తమ కుటుంబ సభ్యులకు అక్కడే చికిత్స చేయించుకుంటున్నారు.

**ఆదర్శంగా నిలుస్తున్న మహిళా సిబ్బంది..**

ఇటీవల పలువురు మహిళా సిబ్బంది తాము పనిచేస్తున్న ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకుని ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. కొద్ది నెలల క్రితం పాల్వంచ సామాజిక ఆరోగ్య కేంద్రంలో నర్సింగ్ ఆఫీసర్ మమత సిజేరియన్ ద్వారా పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. వారం క్రితం అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్ తగరం గణేష్ తన భార్యకు సుఖప్రసవం నిర్వహించి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. అలాగే ఇల్లందు ఆసుపత్రిలో ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్న రజని సిజేరియన్ ద్వారా ఆడబిడ్డకు జన్మనిచ్చారు.భద్రాచలం ఆసుప్రతిలో పనిచేస్తున్న డాక్టర్ ఆశా పర్వీన్ కి అదే ఆసుపత్రిలో సుఖప్రసవం జరిగింది.భద్రాచలం నర్సింగ్ సూపరింటెండెంట్ యశోద కూతురికి డెలివరీ తర్వాత పుట్టిన శిశువు వెంటనే ఏడుపు రాకపోతే కొన ఊపిరితో ఉన్న శిశువును సైతం ఆ ఆసుపత్రిలోని పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చికిత్స చేసి ఊపిరి పోసారు.అలాగే గడిచిన ఒక సంవత్సరం కాలం లో పదుల సంఖ్య లో సిబ్బంది భద్రాచలం, మణుగూర్ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగాయి. ప్రసవాలే కాకుండా సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు కంటి ఆపరేషన్లు, ఎముకల ఆపరేషన్లు, గర్భసంచి ఆపరేషన్లు, మరియు ఇతర సేవలు సైతం తాము పనిచేస్తున్న ఆసుపత్రులలో చికిత్స పొందారు.

**ఏజెన్సీ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నాం - డీసీహెచ్ఎస్**

ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని, ఆసుపత్రులలో వసతులు వైద్య ప్రమాణాలు గణనీయంగా పెరిగాయని డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు తెలిపారు.అన్ని ఆసుపత్రుల్లో 24 గంటల వైద్య సేవలు, ఉచిత రక్త పరీక్షలు, టీఫా స్కానింగ్, ఏసీ వార్డులు, పరిశుభ్రమైన వాతావరణం, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, రోగులకు అనుకూల సౌకర్యాలు,సదుపాయాలు అందుబాటులో ఉండటం వల్ల స్థానికంగానే చికిత్స పొందేలా ఆసుపత్రి ఉద్యోగుల్లో నమ్మకం పెరుగుతోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బంది, సమయానికి అందే చికిత్స వల్ల రోగులు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతోందని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకువచ్చి, గ్రామీణ ,ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

# రన్ ఫర్ జీసస్ బ్రోచర్ విడుదల




**కోదాడ, మార్చి 24 (మీడియా టుడే)-:**

గుడ్ ఫ్రైడే ఈస్టర్ పండగల సందర్భంగా ప్రతి సంవత్సరం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ట్రెజరర్ ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గం కలిసికట్టుగా ఘనంగా ర్యాలీ ఏర్పాటు చేస్తున్నారు ఈ సందర్భంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమ బ్రోచర్ విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోర్ కమిటీ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, డిసిప్లిన్ కమిటీ చైర్మన్, రెవ. డాక్టర్ వి యేసయ్య, వైస్ చైర్మన్ గుడిబండ ఎషయ్య, కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ అధ్యక్షులు బ్రదర్ రామారావు, గౌరవ సలహాదారు డేవిడ్ రాజారావు వర్క్ ఇన్ ప్రెసిడెంట్ రమేష్, శ్రీనివాసగౌడ్, సెక్రటరీ కొర్నేలీ, పాస్టర్ పాలు చారి, మోతే ప్రెసిడెంట్ లాజర్, పాస్టర్ యూత్ అధ్యక్షులు సురేష్,పాస్టర్ రూపస్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మండలానికి చేరిన సాగర్ జలాలు

**మీడియా టుడే మధిర:**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు గత శుక్రవారం నాగార్జునసాగర్ జలాలను విడుదల చేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే స్పందించిన అధికారులు మంగళవారం ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం మేజర్ కు మామునూరుపేట చెరువుకు కట్టలేరు సాగర్ జలాలు వచ్చాయని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వ్యాసంగిలో రైతులకు నీటి కష్టాలు లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సాగర్ జలాలను విడుదల చేసినట్లు దానికి భట్టి విక్రమార్క కు మండల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తలుపు రెడ్డి నాగిరెడ్డి, మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుడేటి బాబురావు, పిచ్చిరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ పాషా, క్లస్టర్ ఇన్చార్జి శీలం వెంకటరామిరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు దేవరకొండ రాజీవ్ గాంధీ,కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

మీడియా టుడే
బుధవారం, మార్చి 25, 2026

# మైభారత్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కిట్స్ యువతకు అందజేత

**పలు మండలాల్లో యువతకు వికాస్ అభియాన్ గురించి అవగాహన**



**మీడియా టుడే మధిర:**
యువతకు యువ మండల్ వికాస్ అభియాన్ గురించి అవగాహన కల్పించి వారికి మై భారత రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కాసిన కిషోర్ కుమార్ తెలిపారు. స్థానిక మండల కేంద్రమైన ఎర్రుపాలెం స్త్రీ శక్తి సముదాయంలో డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతిరాల ఆదేశాల మేరకు అకౌంట్ ప్రోగ్రాం అధికారి భానుచందర్ సహకారంతో మంగళవారం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలు మధిర, వైరా, ఖమ్మం రూరల్, తల్లాడ, పెనుబల్లి మండలాల యువతకు యువ మోడల్ వికాస్ గురించి అవగాహన కల్పించి దానిలో వారికి రిజిస్ట్రేషన్ చేయించి స్థానిక ఎంపీడీవో సురేందర్, సర్పంచ్ నంద్రు అశ్వని ఏపీఎం హరినారాయణ సమక్షంలో వారికి స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో వెలుగు సిసిలు తదితరులు పాల్గొన్నారు

# ( ABVP ) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం

**రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ లోపల్లి రాజు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ . మీడియా టుడే : మార్చి 24 :**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిరిసిల్ల జిల్లా శాఖ కన్వీనర్ లోపల్లి రాజు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించకపోవడం మరియు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు పెండింగ్లో ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఈ నేపథ్యంలో చేనేత విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని విద్యా రంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కొనసాగితే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా హాస్టల్ ఇన్చార్జి పూజ కార్తీక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద వంశీకృష్ణ, ఫణి కిషోర్, సిరిసిల్ల టౌన్ వైస్ ప్రెసిడెంట్ కేసరి శివ సాయి, నిఖిల్, అరుణ్, లావణ్య, శృతి, స్వాతి, పావని, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

**గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ**




**( గరిడేపల్లి మీడియా టుడే మార్చి24)**
మండల పరిధిలోని పిహెచ్సి ఉద్యోగులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పనికి ఆహార పథకం సిబ్బంది ప్రజలు టీబీ నిర్మూలన కోసం ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ మాట్లాడుతూ క్షయ వ్యాధి అనేది మైకో బ్యాక్టీరియం ట్యూబర్ క్యూలోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే ఒక అంటూ వ్యాధి అని ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుందని కానీ శరీరంలో ఇతర భాగాలకు కూడా వ్యాపించవచ్చని గాలి ద్వారా ఒకరి నుండి మరొకరికి సోకే ఈ వ్యాధిని సరైన వైద్యం మరియు క్రమబద్ధమైన మందులు వాడటం ద్వారా పూర్తిగా చికిత్స చేయవచ్చు అని అన్నారు క్షయ వ్యాధి వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు క్షయ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పౌష్టికాహారం తీసుకోవాలి క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ రోగనిరోధక శక్తిని పెంచుకోండి దగ్గు లేదా తుమ్ము వచ్చినప్పుడు మాస్కు ధరించడం గాలి వెళ్తురు బాగా ఉండే చోట ఉండటం వంటి జాగ్రత్తలు తీసుకుంటే క్షయ వ్యాధిని వ్యాప్తి చెందకుండా అరికట్టడంలో సహాయపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్సవాల ఏర్పాట్లలో వేగం పెంచాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరోవాసు ,మార్చి24(మీడియా టుడే):**
భద్రాచలం లో ఈ నెల 27న నిర్వహించనున్న శ్రీరామనవమి, 28న మహా పట్టాభిషేకం ఉత్సవాల ఏర్పాట్లను మంగళ వారం జిల్లా కలెక్టర్ అంకిత్ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ఉత్సవాలకు సమయం తక్కువగా ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లలో వేగం పెంచాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా భద్రతా ఏర్పాట్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రవాణా వంటి మౌలిక సదుపాయాలు ఎటువంటి లోపాలు లేకుండా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించిన భూమి పూజ, శిలాఫలకం ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పనులలో ఆలస్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న గ్యాలరీలు, వేదికలు, భక్తులకు కూర్చునే సదుపాయాలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని పార్కింగ్, వైద్య సదుపాయాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఉత్సవాల సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించగలమని, ప్రతి అధికారి బాధ్యతతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు .ఈ పరిశీలనలో శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, దేవస్థానం ఈవో దామోదర్ రావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పంచాయతీ ఈవో,వివిధ శాఖల అధికారులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక వ్యాపారవేత్తలకు ఆర్బీఐ అవగాహన సదస్సు

**ఎంఎస్ఎంఈ లతో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం: ఆర్బీఐ**

**జనరల్ మేనేజర్ ముత్యాల జ్ఞాన సుప్రభాత్ - సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక.**



**భద్రాచలం,మార్చి24(మీడియా టుడే):**
భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారు భద్రాచలం గిరిజన భవన్ లో ఔత్సాహిక వ్యాపారవేత్తలకు బ్యాంకులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాలపై అవగాహన కల్పించే విధంగా ఎం.ఎస్. ఎం. ఇ. టౌన్ హాల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ముత్యాల జ్ఞాన సుప్రభాత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా (ఎం. ఎస్. ఎం. ఇ) కార్యకలాపాలను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయ ఆధార పరిశ్రమలు, వృత్తి వ్యాపారాలు అభివృద్ధి చెంది, నిరుద్యోగ సమస్య తీరడం తో పాటు, ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన ఉత్పత్తులు అందించే అవకాశం ఉందన్నారు. తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఎం. ఎస్. ఎం. ఇ.లు కీలక పాత్ర పోషిస్తున్నాయని అయన పేర్కొన్నారు. అన్ని బ్యాంకులు తాము ఇచ్చే రుణాలలో ఎం. ఎస్.ఎం. ఇ కొరకు కేటాయించిన లక్ష్యాలు సాధించాలని ఆయన సూచించారు.ప్రతి ఒక్కరూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే లింకులు, ఆఫర్ ల పట్ల జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. సురక్షితమైన, అధికారిక వెబ్ సైట్లు వాడాలని, పొరపాటున సైబర్ నేరగాళ్ల బారిన పడితే వెంటనే 1930 కి కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంక్ అధికారులు, వివిధ బ్యాంకుల అధికారులు, నాబార్డ్ జిల్లా అధికారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్, సెర్ప్ అధికారులు , సి. ఎఫ్.ఎల్ సిబ్బంది పాల్గొని వివిధ పథకాలు, అర్హత వివరాలు, దరఖాస్తు విధానం తెలియ చేశారు. భద్రాచలం పరిసర ప్రాంత ఔత్సాహిక వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఐపీఎస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ . మీడియా టుడే: మార్చి 24**
వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ను మంగళవారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, పెండింగ్లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ (విపిఓ) వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని, వార్డులు, గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులపై ఆలస్యం చేయకుండా బాధితులకు తక్షణ స్పందన ఇవ్వాలని తెలిపారు. పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డయల్ 100 కాల్స్కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకోవాలని బ్లూ కోల్ట్, పెట్రోల్ వాహన సిబ్బందిని ఆదేశించారు పెట్రోలింగ్ సమయంలో రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు. నేరాల నివారణలో భాగంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పెంచాలని,కీలక ప్రదేశాల్లో మరిన్ని కెమెరాలు అమర్చేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, "ూతీతీఅజవ ూశ్రీఅజవ" కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల డ్రైవింగ్పై ప్రత్యేక డ్రైవ్లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్,ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ పాల్గొన్నారు.

# పంచాయతీ నిధుల వివాదం

**గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం పై వాట్సాప్ గ్రూపులో వైరల్**




**( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 24)**
మండలంలోని కీతవారిగూడెం గ్రామ పంచాయతీలో నిధుల వినియోగంపై తీవ్ర వివాదం నెలకొంది. పంచాయతీ తీర్మానాల్లో మార్పులు చేసి లక్షల్లో నిధులు అక్రమంగా డ్రా చేసినట్లు మంగళవారం సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశమైంది. తీర్మానాల్లో నమోదు చేసిన మొత్తాలను తరువాత మార్పులు చేసి అధిక మొత్తాలను డ్రా చేసినట్లు ఉపసర్పంచ్ చిత్తలూరి వీరస్వామి తెలిపారు. ఒక సందర్భంలో రూ.3 లక్షలుగా నమోదు చేసిన మొత్తాన్ని తర్వాత రూ.7,99 ,500లకు పెంచి డ్రా చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇదే తరహాలో మరొక తీర్మానంలో రూ.3,73, 912గా చూపించి, తరువాత దానిని రూ.4,61,912లకు మార్చి నిధులు తీసుకున్నట్లు ఆరోపించారు. అలాగే, 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామ అభివృద్ధి పనులకు వినియోగించాల్సి ఉన్నప్పటికీ, వాస్తవానికి పనులు చేపట్టకుండా కేవలం పత్రాలపైనే చూపిస్తూ నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆయన అభిప్రాయపడ్డారు. తనను నమ్మబలికి సంతకాలు తీసుకుని, అనంతరం వివరాలను మార్చి నిధులు డ్రా చేశారని కూడా ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మొత్తం ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా వినియోగించిన నిధులను తిరిగి రికవరీ చేయాలని ఉప సర్పంచ్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆరోపణలపై వాస్తవాలు వెలుగులోకి రావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అధికార యంత్రాంగం ఎలా స్పందిస్తుందో అని స్థానికంగా ఆసక్తి నెలకొంది. పంచాయతీ కార్యదర్శినీ వివరణ కోసం ఫోను చేయగా ఫోనును స్విచ్ ఆఫ్ చేసుకున్నారు, ఎంపీడీవో ఆర్. సరోజను వివరణ కోరగా సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలపై నేడు గీత వారి గూడెం గ్రామపంచాయతీలో విచారణ జరిపి ఉన్నత అధికారులకు నివేదికను పంపిస్తామని తెలిపారు.

## 49వ డివిజన్లో డ్రైనేజ్ పనులకు మేయర్ భూమి పూజ



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 24 :** నగరంలోని 49వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులను నగర మేయర్ పరిశీలించి భూమి పూజ చేసి ప్రారంభించారు. సంతోషిమాత టెంపుల్ ప్రధాన రహదారి సమస్యలను పరిశీలించిన మేయర్ తొందరలో సమస్యలు పరిష్కరించే విధంగా సహకరిస్తాన ని డివిజన్ ప్రజలకు, కార్పొరేటర్ ఎన్నమ్ లక్ష్మి ప్రకాష్ కు హామీ ఇచ్చారు. అనంతరం భాగ్యనగర్ డ్రైనేజీ పనులకు నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. నగరంలోని 66 డివిజన్లలో నగర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. కార్పొరేటర్ ఎన్నమ్ లక్ష్మి ప్రకాష్ మాట్లాడుతూ డివిజన్ లోని సమస్యలు పరిష్కరించే దిశగా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కర్రే అనిల్ , బండ రమణారెడ్డి , గాజే శివరాం మరియు డివిజన్ నాయకులు , కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ రియల్ ఎస్టేట్ సంక్షేమ హక్కుల రక్షణ సంఘం

### పాలేరు డివిజన్ అధ్యక్షుడిగా చిట్యాల సైదా బాబు నియామకం

**నేలకొండపల్లి మార్చి 24 వీడియో టుడే**




నేలకొండపల్లి మండల పరిధిలోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన చిట్యాల సైరబాబును. తెలంగాణ రియల్ ఎస్టేట్ సంక్షేమ హక్కుల రక్షణ సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర రియల్ ఎస్టేట్ సంక్షేమ హక్కుల రక్షణ సంఘం అధ్యక్షుడు పల్లెల శ్రీకాంత్ మంగళవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సైదా బాబు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ నన్ను పాలేరు డివిజన్ అధ్యక్షుడిగానియమించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపాడు. నన్ను నమ్మి నాకు ఈ పదవి ఇచ్చినందుకు నేను నిజాయితీగా పని చేస్తారని ఆయన చెప్పారు. రియల్ ఎస్టేట్ అభివృద్ధికి కృషి చేస్తానని. సైదా బాబు చెప్పారు.

## చిన్నారుల అభివృద్ధికి ఎస్బీఐ చేయూత

**సహాయం -అంగన్వాడీ పిల్లలకు విద్యా, వినోద సామగ్రి పంపిణీ.**

**విద్యా వాతావరణం మెరుగుపడుతుంది: జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మార్చి 24(మీడియా అటుడే):**




పాల్వంచ - కొత్తగూడెం ప్రాజెక్ట్ల పరిధిలోని పాలకోయతండా, రామవరం-9 అంగన్వాడీ కేంద్రాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) పాన్ ఇండియా సిఎస్సార్ కార్యక్రమంలో భాగంగా పలు అవసరమైన వస్తువులను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఎస్బీఐ ఆధ్వర్యంలో చిన్నారుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఆటవస్తువులు, జారుడు బల్లలు, వాటర్ ఫిల్టర్లు, ఎల్ఈడి టీవీలు, రైస్ కుక్కర్లు, ప్లేట్లు, గ్లాసులు, స్కూల్ బ్యాగులు, వర్క్ బుక్స్, పెన్సిల్స్, కలర్ పెన్సిల్స్ తదితర సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మిత్రా హోలిస్టిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ హైదరాబాద్కు చెందిన లక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనిన మాట్లాడుతూ, ఎస్బీఐ తమ సిఎస్సార్ నిధుల ద్వారా ఒక్కో కేంద్రానికి లక్ష రూపాయల విలువైన సామగ్రి అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సామగ్రి ద్వారా పిల్లల్లో మేధాశక్తి పెరుగడమే కాకుండా పాఠశాల పట్ల ఆసక్తి కూడా పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ బ్రాంచ్ మేనేజర్లు భావ్ సింగ్ (సిల్ క్యాంపస్), వెంకట రమణ (రుద్రంపూర్), జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనిన, సీడీపీఓలు ప్రసన్న, పద్మశ్రీ, కార్పొరేటర్లు శ్యామల, కంచర్ల హిమశ్రీ, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, పద్మ, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

**టేక్మాల్: మార్చ్ 24 (మీడియా టుడే)**



టేక్మాల్: వ్యవసాయ క్షేత్రంలోని బోరు స్టార్టర్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ఓ రైతు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన ఘటన టేక్మాల్ మండలంలోని షాబాద్ తండాలోచోటుచేసుకుంది. ఎస్సై అరవింద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన రామావత్ మోత్య 55 మంగళవారం తన వ్యవసాయ క్షేత్రంలోని బోరు వద్ద పంటకు నీరు కోసం మోటర్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై అరవింద్ కుమార్ తెలిపారు."

# గిరిజన గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి

### నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్



**నేలకొండపల్లి మార్చి 23 మీడియా టుడే**

తెలంగాణలో ఉన్న గిరిజన గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించి వాటిని అభివృద్ధి పరచాలని నేలకొండపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడుపాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం నేలకొండపల్లి మండల పరిధిలోని శంకరగిరి తండ గ్రామంలో ఎస్పీ మోర్చా మండల అధ్యక్షుడు తేజవత్ నాగరాజు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ హాజరై సుధాకర్ మాట్లాడుతు.గిరిజన తండలకు ప్రచ్చేక నిధులు కేటాయించాలని.తండల పై ప్రచ్చేక శ్రద్ధ చూయించి ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాలని. గిరిజన గ్రామాలలో ఇళ్ల స్థలాలు లేక చిన్న చిన్న గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని. వారికిఇళ్ల స్థలాలు ప్రభుత్వం స్థలం కేటాయించాలని. స్థలంలేని గిరిజనులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వంని డిమాండ్ చేశారు. భూమి లేనిగిరిజనులకు ప్రభుత్వం 3ఎకరాల భూమి ఇవ్వాలని. చదువుకున్న గిరిజన పిల్లలకు ఉద్యోగం అవకాశాలు కల్పించాలని. గిరిజన మహిళలకు ప్రతి నేల 3000రూపాయలు ఇవ్వాలని గత శాసనసభ ఎన్నికల ముందు ఎస్టీలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఆయన కోరారు. ప్రతి తండ కువాటర్ సదుపాయం కల్పించాలని గిరిజనుల హక్కుల కోసం బీజేపీ నిరంతరం పోరాట చేస్తుందని సుధాకర్ చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ టి మోర్చా మండల ప్రధానకార్యదర్శి మూడు రమేష్, ఎస్ టి మోర్చా మండల ఉపధ్యక్షుడు బానోత్ శ్రీను. మండల నాయకులు తేజవత్ హనుమంత్, తేజవత్ సిధార్థ, బానోత్ పవన్, తేజవత్ గోపీచంద్ బీజేపీ మండల ఉపధ్యక్షుడు కొండా హర్షవర్ధన్, మండల కిసాన్ మోర్చా పుట్టా సత్యనారాయణ, మండల సోషల్ మీడియా ఇంచార్జి కందరబోయిన గోపి. తదితరులు పాల్గొన్నారు.

# మఠంపల్లి మండల కేంద్రంలో ఘనంగా ఐదో మహాసభ

**( సూర్యాపేట జిల్లా)// హుజూర్ నగర్ : మీడియా టుడే మార్చి 24 :** సూర్యపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఐదవ రాష్ట్ర మహాసభ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి సభకు ముఖ్య అతిథులుగా శ్యామ్ ప్రసాద్ రావు,సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు. చందమళ్ళ సుధాకర్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. కరుణాకర్ రెడ్డి,హైకోర్టు అడ్వకేట్ రాష్ట్ర లీగల్ సేల్. హాజమ్మ, రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్. వంగవీటి శ్రీనివాసరావు,యాదాద్రి జోన్ ఇంచార్జ్. నెమ్మది వెంకటేశ్వర్లు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ. మహిళా కన్వీనర్ తాత్విక రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం అనేది సామాన్యుడికి వజ్రాయుధం లాంటిది,ఆ చట్టాన్ని అందరూ ఉపయోగించుకొని తమ హక్కులను పొందాలని,సమాచార హక్కు సొసైటీ సభ్యులపై తప్పుడు కేసులు పెడితే ఊరుకునేది లేదు అని ప్రశ్నించడం మా బాధ్యత,అవినీతిని అరికట్టడమే మా ద్వేయం అని వారన్నారు. ఇలాంటి మహాసభలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. ఇట్టి సభలో తెలంగాణ రాష్ట్ర జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ



అధ్యక్షులు,మండల అధ్యక్షులు, సొసైటీ ఆర్గనైజేషన్ నెంబర్స్, స్థానిక నాయకులు, గ్రామ సర్పంచ్ వీరలక్ష్మి పాపయ్య, మాజీ సర్పంచ్ మన్యం శ్రీనివాస్రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మహిళా సభ్యురాలు తుపాకుల ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు 50 శాతం పెంపు!





**నేలకొండపల్లి మార్చి 24 మీడియా టుడే**

లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు 50 శాతం పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.లోక్‌సభ, అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను 50 శాతం పెంచాలని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం.

దీని ప్రకారం పార్లమెంట్ స్థానాలు 543 నుంచి 816కి చేరుతాయి. అన్ని రాష్ట్రాలలో కలిపి ప్రస్తుతం4,123 ఉన్న అసెంబ్లీ స్థానాలు 6,185 అవుతాయి. ఏపీలో ప్రస్తుతం ఉన్న 175 అసెంబ్లీ స్థానాలు పెరగటం వలన 263కి చేరుకోనున్నాయి . తెలంగాణ అసెంబ్లీ స్థానాలు ప్రస్తుతం119 స్థానాలు ఉండగా. 60 స్థానాలు పెరుగుతాయి వాటిని కలుపుకుంటే 179కి చేరుతాయి. లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం17 ఉండగా9 పెరుగుతున్నాయి. వాటితో కలుపుకుంటే దాదాప ౨26,కి చేరనున్నాయి పార్లమెంటు అసెంబ్లీ స్థానాలు పెరిగితే. మహిళలకు సముచిత స్థానం దక్కేఅవకాశం ఉంది.

## శ్రీ సీతారాముల కల్యాణ ఆహ్వానం



**రాయికల్-మీడియా టుడే-మార్చి 24:** రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో ఈ నెల 27న జరుగు శ్రీ సీతారాముల కల్యాణ కల్యాణ ఆహ్వానం పత్రికలు హిందూ సమ్మేళన సమితి...హనుమాన్ దీక్ష స్వాములు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ఆహ్వానించారు. గ్రామంలోని ఉత్తర వాడ రెడ్డి పంక్షన్ హాల్ లో కళ్యాణం జరుపుతున్నట్లు తెలిపారు. హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో సామూహిక భజన, సామూహిక హనుమాన్ చాలిషా పారాయణము, సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాషనూరి మఠం జగదీశ్వర్, సమితి అధ్యక్షుడు బుస గంగామల్లయ్య, నిర్వహకులు దొంగ జితెందర్, కోశాధికారి బెతి రాజు, నాగిరెడ్డి సంతోష్, అనుమల్ల సత్యనారాయణ, దొంగ లింగారెడ్డి, పురాణం భవానీ, రాములు, రామన్న, సద్ది మహిపాల్, కాలాగిరి మధుకర్ దేశవేని శ్రీనివాస్, శివనీతి గంగారెడ్డి, ఆమరెందర్, నేరెల్ల విజయ్ గౌడ్, కొల కృష్ణరెడ్డి, బొమ్మన బాబు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులో నో స్టాక్ అనడంతో ఆందోళనలో వాహనదారులు

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ . మీడియా టుడే : మార్చి 24**

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ నో స్టాక్ అని బోర్డు పెట్టడంతో వాహనదారులు కిక్కిరిసిపోయారు మంగళవారం రోజు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనేక పెట్రోల్ బంకులు 'నో స్టాక్' బోర్డులు పెట్టి మూసివేయడంతో, తెరిచి ఉన్న కొన్ని బంకుల వద్ద రద్దీ మేరలో సిరిసిల్ల జిల్లా లో ఉన్నటువంటి బంకుల్లో వాహనదారులు క్యూలో కనిపించారు . రాష్ట్రంలో ఎక్కడా ఇంధన కొరత లేదని అధికారులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా దీంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. కొన్నిచోట్ల తెరిచి ఉన్న బంకుల వద్ద కార్లు ఆటోలు,, బైక్‌లతో భారీ రద్దీ నెలకొంది. వాహనాలు గంటల తరబడి బారులు తీరాయి ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని పెట్రోలు,డీజిల్ కొరత ఉన్నదా లేదా అని చెప్పాలని వాహన దారులు కోరుతున్నారు





# అతని వల్లే డ్యాన్స్‌లో పర్‌ఫెక్షన్!

ఇరవైఏండ్ల సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో హిట్ చిత్రాల్లో భాగమైంది అగ్ర కథానాయిక తమన్నా. హీరోయిన్‌గా రాణిస్తూనే మరోవైపు ప్రత్యేక గీతాల ద్వారా యూత్‌లో క్రేజ్ దక్కించుకుంది. ఇటీవలకాలంలో 'స్త్రీ-2' చిత్రంలో 'ఆజ్ కీ రాత్..' పాట బాగా పాపులర్ అయింది. తమన్నా నటించిన 'డూ యూ వాన్నా పార్ట్‌నర్' అనే వెబ్‌సిరీస్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్నది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో డ్యాన్స్‌లో తన ప్రతిభకు కారణం అల్లు అర్జున్ అని వెల్లడించింది. "బద్రీనాథ్' టైంలో డ్యాన్స్ విషయంలో బన్నీ బాగా ఎంకరేజ్ చేశారు. మంచి పర్‌ఫెక్షన్‌తో డ్యాన్స్ ఎలా చేయాలో అతని నుంచి నేర్చుకున్నా. ఆ సినిమా తర్వాత నాకు డ్యాన్స్ పరంగా చాలా ఆఫర్లొచ్చాయి. స్పెషల్ సాంగ్స్‌తో కూడా పాపులర్ అయ్యాను' అని చెప్పింది తమన్నా. ఈ ఏడాది 'ఓదెల-2' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది తమన్నా. ప్రస్తుతం ఈ భామ హిందీలో నాలుగు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.



# మీనాక్షి చౌదరి ట్రావెల్ డైరీ స్పెషల్..

ఇచట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది హర్యానా సుందరి మీనాక్షి చౌదరి. ఆ తర్వాత హిట్ 2, గుంటూరు కారం సినిమాలతో హిట్స్‌ను ఖాతాలో వేసుకుంది. గతేడాది మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన లక్కీ భాస్కర్ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపించింది. ఎప్పుడూ ఏదో ఒక ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌తో ఫుల్ బిజీగా ఉండే ఈ భామ కాస్త బ్రేక్ తీసుకొని వెకేషన్ టూర్ ప్లాన్ చేసుకుంది. ఇంతకీ మీనాక్షి చౌదరి ఎక్కడికెళ్లిందనుకుంటున్నారా..? ఈ భామ జపాన్ దేశానికి టూర్ వేసింది. స్టైలిష్ డ్రెస్‌లో ఉన్న మీనాక్షి జపాన్ వీధుల్లో వర్షం పడుతుంటే గొడుగు పట్టుకొని మాన్‌సూన్ అందాలను ఆస్వాదించింది. ఈ ఫొటోలపై మీరూ ఓ లుక్కేయండి మరి. ఓ వైపు ఛమక్కుమని మెరుస్తున్న చెవిపోగులు, మరోవైపు సాధారణ పోనీటైల్ లాంటి జుట్టుతో ఉన్న ఈ చిన్నది అందమైన చిరునవ్వుతో అందరినీ ఆకర్షిస్తోంది. ప్రతీ వీధిలో మీనాక్షి చౌదరి దిగిన ఫొటోలు జపాన్ టూర్‌ను ఎలా ఎంజాయ్ చేసిందో చెప్పకనే చెబుతున్నాయి. జపాన్ వెకేషన్‌లోని ప్రతీ ఫ్రేమ్ తన ట్రావెల్ డైరీలో ప్రత్యేకంగా నిలిచిపోయేలా కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. 'కొన్ని యాదృచ్ఛిక విషయాలు, సంఘటనలు మనలో శాశ్వత ముద్ర వేస్తాయి. ఈ అద్భుతమైన రోజు నుండి నాకు అలాంటి ఒక జ్ఞాపకం లభించినందుకు నేను కృతజ్ఞురాలినని భావిస్తున్నాను. జపాన్‌లో మేము ఒక అందమైన కేఫ్‌ను గుర్తించాం. అద్భుతమైన వర్షాభావ దృశ్యాల నుండి అక్కడి అందమైన మనుషులతో అందంగా తయారు చేసిన జపనీస్ టీ వరకు అన్నీ ఆస్వాదించాం' అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో క్యాప్షన్ పెట్టింది. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న మీనాక్షి చౌదరి. ప్రస్తుతం అనగనగా ఒక రాజు సినిమాలో నటిస్తోంది.

# రెండు వేలకు మించి ఖర్చుపెట్టను!

అరంగ్రేటం చేసిన అనతికాలంలోనే తెలుగులో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది 'సీతారామం' ఫేమ్ మృణాల్ ఠాకూర్. ప్రస్తుతం హిందీ,



తెలుగు భాషల్లో ఈ భామ భారీ చిత్రాల్లో నటిస్తున్నది. అల్లు అర్జున్-అట్లీ కాంబో చిత్రంలో ఈ సొగసరి ఓ కథానాయికగా నటిస్తున్నట్లు వార్తలొస్తున్నా యి. వరుస భారీ సినిమాలతో ఆర్థికంగా కోరుకున్న స్థాయికి చేరుకున్నప్పటికీ..ఖర్చు విషయంలో మాత్రం పొదుపు పాటిస్తుందట ఈ అమ్మడు. ఇటీవల ఓ ఇంటర్వ్యూ సందర్భంగా డబ్బుపై నియంత్రణ ఉండాలంటూ మృణాల్ చెప్పిన మాటలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. 'నాకు ఖరీదైన దుస్తులు కొనడం అస్సలు ఇష్టం ఉండదు. వాటి కోసం ఎంతో ఖర్చుపెడతాం. ఏదో ఒక సందర్భంలో ధరించడం తప్ప అవి ఎక్కువ సమయం బీరువాల్లోనే ఉండిపోతాయి. అందుకే దుస్తుల విషయంలో రెండుమూడు వేలకంటే ఎక్కువగా ఖర్చు చేయను. ఫిల్మ్ ఈవెంట్స్‌కు మాత్రం కాస్త ఖరీదైన డిజైనర్ క్లాత్స్ ధరిస్తాను. అయితే వాటిని అద్దెకు తెచ్చుకుంటాను. అంత డబ్బులు పెట్టి ఎప్పుడూ బట్టలు కొనను' అని చెప్పుకొచ్చింది మృణాల్ ఠాకూర్.

# అదే సక్సెస్ అనుకున్నా.. టార్గెట్ పెట్టుకున్నా.. కానీ

దాదాపు మూడేళ్లగా మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నారు సమంత చికిత్స తీసుకుంటూనే ఇటు సినిమాలు, అటు ప్రొడక్షన్ హౌస్ పనులు చూసుకుంటోంది. అయితే మయోసైటిస్‌తో పోరాటం తనకెన్నో విషయాలు నేర్పిందని చెబుతున్నారామె. ఒకప్పటితో కంపేర్ చేస్తే ఇప్పుడు ఎన్నో విషయాల్లో తనలో మార్పు వచ్చిందన్నారు సామ్. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మయోసైటిస్ వల్ల జీవితంలో దేనికి ఇంపార్టెన్ ఇవ్వాలో అర్థమైంది. దానితో చేసిన ఆ పోరాటం నన్ను ఎంతగానో మార్చేసింది. గతంలో విజయం అంటే గ్యాప్ లేకుండా సినిమాలు చేయడం అనుకునేదాన్ని. ఏడాదిలో నేను నటించిన ఐదు సినిమాలు విడుదలైన సందర్భాలున్నాయి. అదే సక్సెస్ అని నమ్మి మురిసిపోయేదాన్ని. వరుసగా సినిమాలు చేయాలి, పెద్ద బ్లాక్‌బస్టర్స్‌లో నటించాలి. టాప్ 10 నటీనటుల లిస్ట్‌లో ఉండాలి అని భావించేదాన్ని. బుర్రలో ఎప్పుడూ అదే ఆలోచన. కానీ ఇప్పుడు నా ఆలోచనల్లో మార్పు వచ్చింది. వివరం తెలిసింది. రెండేళ్లుగా నా సినిమాలు విడుదల కాలేదు, టాప్ 10 లిస్ట్‌లోనూ లేను. అలాగే నా దగ్గర రూ.1000 కోట్ల సినిమాలు అంతకన్నా లేవు. అయినా నేను ఇప్పుడు ఉన్నంతలో సంతోషంగానే ఉన్నా' అని అన్నారు. 'ఖుషి' చిత్రం తర్వాత సమంత మరో చిత్రానికి సైన్ చేయలేదు. తన సొంత బ్యానర్‌లో ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌లో వచ్చిన 'శుభం' చిత్రంలో గెస్ట్ రోల్ చేశారు. ప్రస్తుతం తన సొంత బ్యానర్‌లోనే 'మా ఇంటి బంగారం' చిత్రం మాత్రమే తన చేతిలో ఉంది. ఆ సినిమా షూటింగ్ అప్‌డేట్ ఏమీ లేదు.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103